# వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ

ఢిల్లీ: రాహుల్ గాంధీ రాజీనామాతో కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీ బరిలోకి దిగబోతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. కాగా, గత లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండుచోట్ల పోటీ చేశారు. కేరళ లోని వయనాడ్, ఉత్తర్ ప్రదేశ్ లోని రాయబరేలీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి.. రెండు చోట్లా గెలిచారు. దీంతో వయనాడ్‌కు రాజీనామా చేశారు. తాజాగా.. వయనాడ్ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది. నవంబర్ 13న ఉప ఎన్నిక జరుగనుంది. వయనాడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా 48 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నిక జరుగనుంది. వీటన్నింటికి అక్టోబర్ 18న నోటిఫికేషన్, నవంబర్ 13న ఉప ఎన్నిక, నవంబర్ 23న ఫలితాలు విడుదల చేయనున్నారు. కాగా, తొలిసారి ప్రియాంక గాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తుండటం విశేషం.

# దేశంలోనే తొలి బుల్లెట్ రైలు తెస్తాం

న్యూఢిల్లీ : భారత్లో తొలి బుల్లెట్ రైలును తాము తయారు చేయనున్నట్టు ప్రభుత్వ రంగ సంస్థ బీఈఎంఎల్ వెల్లడించింది. ఇందుకోసం రూ.866.87 కోట్లు వ్యయం చేయనున్నామని తెలిపింది. తొలుత రెండు హైస్పీడ్ ట్రయిన్ సెట్ల రూపకల్పన, తయారీ, ప్రారంభం కోసం కాంట్రాక్టు పొంది నట్టు ఆ సంస్థ స్టాక్ ఎక్చేంజీలకు తెలిపింది. ఆ వివరాలు.. ప్రతీ రైలులో ఎనిమిది కోచ్లు ఉంటాయి. వీటిని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) చెన్నైలోని ఇండియన్ రైల్వేస్ తయారీ యూనిట్కు అందించనుంది. ప్రతీ కోచ్ తయారీకి రూ.27.86 కోట్ల వ్యయం అవుతుంది. ఈ మొత్తం కాంట్రాక్ట్ విలువలో డిజైన్ ధర, వన్టైమ్ డెవలప్మెంట్ ఖర్చు, నాన్ రికరింగ్ ఛార్జీలు, జిగ్ల కోసం ఏకకాల ఖర్చు, ఫిక్చర్లు, టూలింగ్, టెస్టింగ్ సదుపాయాలు ఉంటాయి. అహ్మదాబాద్–ముంబయి మధ్య నిర్మిస్తోన్న లైన్లో బుల్లెట్ రైళ్లను నడపడానికి రైల్వే బోర్డు ఇంతకుముందు జపాన్ టెక్నాలజీపై ఆధారపడింది. కానీ జపాన్తో చర్చలు ఇంకా తుదిదశకు చేరుకోనందున ఈ మార్గం కోసం భారత్ ఇప్పుడు దేశీయంగా అభివృద్ధి చేసిన రైళ్లను ఎంచుకోవడానికి వీలుంది. రూ.46 కోట్ల జపాన్ అంచనాల కంటే బీఈఎంఎల్ తక్కువ ఖర్చులో కోచ్లను తయారు చేయనుంది. అదే విధంగా ఆయా మౌలిక వసతులను భవిష్యత్ హైస్పీడ్ ప్రాజెక్టుల కోసం ఉపయోగించుకోవడానికి వీలుందని బీఈఎంఎల్ తెలిపింది.

'ఈ ప్రాజెక్ట్ భారత హైస్పీడ్ రైలు ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలువనుంది. గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయా ణించేలా డిజైన్ చేయనున్నాము.' అని బీఈఎంఎల్ తెలిపింది. గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ముంబయి– అహ్మదాబాద్ రూట్కు షింకన్సెన్ ఇ5 సిరీస్ బుల్లెట్ ట్రయిన్ను అందుబాటులోకి తేవాలని కేంద్రం భావించింది. కాగా.. ప్రపంచ వ్యాప్తంగా ఫ్రెంచ్, జపనీస్ షంకన్సెన్ ట్రయిన్లు గంటకు 250 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయి. బుల్లెట్ ట్రయిన్ల తయారీ కోసం బీఈఎంఎల్ తన బెంగళూరూ రైల్ కోచ్ కాంప్లెక్స్ను ఉపయోగించే అవకాశాలున్నాయి. 2026 ముగింపు నాటికల్లా పూర్తి ఏసీతో కూర్చుని ప్రయాణించేలా కోచ్లను డెలివరీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆధునిక సౌకర్యాలు, ఎంటర్టైన్మెంట్ పరికరాలతో వీటిని డిజైన్ చేయనుంది.

# ఉచిత పథకాలపై వైఖరేమిటి?

న్యూఢిల్లీ: ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత పథకాలపై వైఖరేమిటో చెప్పాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు పంపించింది. ఉచిత పథకాలను నియంత్రించాలని కోరుతూ దాఖలైన మరో వ్యాజ్యాన్ని స్వీకరించిన ధర్మాసనం ఈ నోటీసులు ఇచ్చింది. బెంగళూరుకు చెందిన శశాంక్ జె శ్రీధర ఈ పిటిషన్ వేశారు. ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోందని, అందువల్ల ఇలాంటి హామీలను నియంత్రించేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరారు. ఎన్నికల హామీల అమలును పర్యవేక్షించడానికి ఎలాంటి వ్యవస్థ లేని విషయాన్ని కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఆధ్వర్యంలోని త్రిసభ్య ధర్మాసనం..సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి నోటీసులు పంపించింది. ఇదే విషయమై ఇప్పటికే దాఖలైన వ్యాజ్యాలతో దీనిని జత చేసింది. ఉచిత పథకాలపై పూర్తిగా నిషేధం విధించాలని కోరుతూ ఇదివరకే బీజేపీ నాయకుడు అశ్విన్ కుమార్ ఉపాధ్యాయ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.

# మరో 80 వేల ఏళ్ల వరకు చూడలేం!

ఢిల్లీ: అద్భుత ఖగోళ దృశ్యాలను వీక్షించేందుకు ఆసక్తిని కనబరిచే భారత ఔత్సాహికులకు గుడ్‌న్యూస్. మరో అరుదైన ఖగోళ దృశ్యం వినీలాకాశంలో కనువిందు చేస్తోంది. జనవరి 2023లో గుర్తించిన సీ/2023 ఏ3 అనే తోకచుక్క ప్రస్తుతం భారత్ నుంచి కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా ఔత్సాహికులు దీనిని సాధారణ కళ్లతో వీక్షించవచ్చునని, మసకబారిన బంతిలా కనిపిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే టెలిస్కోప్‌తో చూస్తే మరింత స్పష్టంగా కనిపిస్తుందని సూచించారు. సీ/2023 ఏ3 తోకచుక్క సెప్టెంబరు 28, 2024న సూర్యుడికి దగ్గరగా చేరింది. ఆ రోజు నుంచి సూర్యుడికి దూరంగా కదలడం ప్రారంభించింది. అందుకే ప్రస్తుతం భూమి నుంచి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ తోకచుక్క అరుదైన ఖగోళ ఘట్టమని, మరో 80,000 సంవత్సరాల వరకు ఇది కనిపించదని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత దశాబ్దకాలంలో ఇదే అత్యంత ప్రకాశవంతమైన తోకచుక్క అని పేర్కొన్నారు. భారతదేశం అంతటా ఈ తోకచుక్క కనిపిస్తోంది. అక్టోబర్ 14–24 మధ్య ఇది మరింత ఎక్కువ స్పష్టంగా కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు సూర్యోదయానికి ముందు తెల్లవారుజాము సమయం ఉత్తమమని శాస్త్రవేత్తలు సూచించారు. ఇక అక్టోబర్ 12 నుంచి ఈ తోకచుక్క సూర్యాస్తమయం తర్వాత పశ్చిమ దిశలో కూడా కనిపిస్తోందని చెప్పారు. ఈ తోకచుక్కకు సంబంధించి ఖగోళ ఫోటోగ్రాఫర్లు, ఔత్సాహిక ఖగోళ శాస్త్రవేత్తలు తీసిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల నుంచి కొందరు ఈ ఫొటోలు తీశారు. ఈ చిత్రాలలోని తోకచుక్క పొడవాటి తోకతో మెరుస్తూ కనిపిస్తోంది. అయితే భారతదేశంలో ప్రస్తుతం ఆకాశం స్పష్టంగా ఉన్న లడఖ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి తోకచుక్క స్పష్టంగా కనిపిస్తోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## వచ్చే క్యాబినెట్ సమావేశం లోపు
## ఇసుక సమస్య పరిష్కారం కావాలి: సీఎం చంద్రబాబు

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం జరిగింది. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇసుక అంశంలో జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలపై చంద్రబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. ఉచిత ఇసుక విధానం, మద్యం అమ్మకాల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఉచితంగానే ఇసుక పంపిణీ చేస్తోందని, అయినప్పటికీ ఇసుక పొందడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇసుక విషయంలో రవాణా చార్జీలు మినహా మరే ఇతర రుసుములు ఉండకూడదని స్పష్టం చేశారు. వచ్చే క్యాబినెట్ సమావేశంలోపు ఇసుక సమస్య పరిష్కారం కావాలని పేర్కొన్నారు. కొందరు దళారుల వల్ల ప్రజలకు ఇసుక భారంగా మారుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఉచిత ఇసుక విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని మంత్రివర్గానికి స్పష్టం చేశారు.

# మహారాష్ట్రలో హెూరాహెూరీ

ముంబై : మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్ ఇది. మహారాష్ట్రలో ఈసారి నేరుగా అధికారాన్ని దక్కించుకొని ప్రజా మద్దతు తమకే ఉందని నిరూపించుకునేందుకు బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన మహాయుతి ప్రయత్నం చేస్తున్నది. మరోవైపు పార్టీల్లో చీలకలతో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందాలని కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(శరద్ పవార్)తో కూడిన మహా వికాస్ అఘాడీ పట్టుదలగా ఉంది.

### మహాయుతి బలాబలాలు

కేంద్రంలో అధికారంలో ఉండటం, బీజేపీ నేతృత్వంలో మూడు పార్టీల మధ్య సమన్వయం ఉండటంతో పకడ్బందీగా ఎన్నికలకు సిద్ధం. ఇటీవల ప్రారంభించిన కొత్త పథకాలు, కేంద్రం భారీగా కేటాయిస్తున్న నిధులు, చేపట్టిన కొత్త ప్రాజెక్టులు ఓట్లు కురిపిస్తాయని మహాయుతి ఆశలు పెట్టుకున్నది. హర్యానాలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ఇటీవల సాధించిన విజయం కూటమిలో జోష్ నింపింది. ఇక్కడా హర్యానా ఫలితాలను పునరావృతం చేయాలని ప్రయత్నిస్తున్నది. మరాఠాల కోటా ఉద్యమం, శివాజీ భారీ విగ్రహం కూలడంతో ప్రజల మనోభావాలు దెబ్బతినడం వంటి పరిణామాలు వ్యతిరేకంగా మారాయి.

### మహావికాస్ అఘాడీ బలాబలాలు

శివసేన, ఎన్సీపీలో చీలికలపై మహారాష్ట్ర ప్రజల్లో సానుభూతి ఉంది. ముఖ్యంగా ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌పై ప్రజలు సానుభూతిని కనబరుస్తున్నారని కూటమి అంచనా వేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 48 స్థానాల్లో ఏకంగా 30 స్థానాలను గెలుచుకోవడం కూటమిలో ఉత్సాహాన్ని నింపింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ ఫలితాలను రిపీట్ చేయాలని పట్టుదలగా ఉంది. సానుభూతి మినహా ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు ఇతర బలమైన అంశాలు ఏమీ చూపించలేకపోవడం కూటమికి మైనస్‌గా మారే అవకాశం ఉంది. అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి ఎవరు అవుతారనే స్పష్టత లేకపోవడం నష్టం కలిగించొచ్చు.

## ప్రధాని మోదీకి ఇచ్చిన హామీ నెరవేర్చారు సరే..
## రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల మాటేంటి?: వైఎస్ షర్మిల

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై మరోసారి విమర్శలు గుప్పించారు. సూపర్ సిక్స్ హామీల విషయమై ప్రభుత్వాన్ని నిలదీశారు. 22 లోక్‌సభ సీట్లకు గాను 21 సీట్లు గెలిచి ప్రధాని మోదీకి ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు గర్వంగా ఉందన్న మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా షర్మిల కౌంటర్ వేశారు. ప్రధాని మోదీ హామీ నెరవేర్చామన్న మీరు ఏపీ ప్రజలకు నెరవేర్చని హామీల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ఆమె ప్రశ్నించారు. ఫ్రాంక్లీ స్పీకింగ్ టీవీ షోలో మిమ్మల్ని చూడడం చాలా బాగుందని, కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు మీరు ఇచ్చిన హామీలపై మీ ఉద్దేశం ఏంటో స్పష్టంగా చెప్పాలని అడిగారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 4 నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ మీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరలేదని షర్మిల దుయ్యబట్టారు. ఇక సీఎం చంద్రబాబు ప్రతివారం దేశ రాజధాని ఢిల్లీకి పరుగులు పెడుతున్నప్పటికీ ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రధాని ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లకు దిక్కులేకుండా పోయిందన్నారు. వాటి పురోగతి పనులపై మంత్రి లోకేశ్ స్పష్టంగా మాట్లాడితే బాగుంటుందని షర్మిల అన్నారు.

# కొనే వారు లేరు.. అమ్మేవాళ్లు లేరు

మొదటి పేజి తరువాయి




కొనుగోళ్లు, అమ్మకాలు నిత్యం జరుగుతుంటాయి. రిజిస్ట్రేషన్ ద్వారా సర్కార్ ఖజానాకు పెద్ద యెత్తున ఆదాయం కూడా లభిస్తుంది.

ఖాళీగా అనేక ఫ్లాట్లు...

కానీ గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రియల్ వ్యాపారం మందగించిందని వ్యాపారులు చెబుతున్నారు. హైదరాబాద్ లో నిర్మించిన అనేక అపార్ట్‌మెంట్లు కొనేవారు లేక ఖాళీగా ఉన్నాయి. తక్కువ ధరకు ఇస్తామన్నా కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో తాము వడ్డీకి అప్పులు తెచ్చి అపార్ట్‌మెంట్లు నిర్మించామని, ఇప్పుడు కొనుగోలు చేసే వారు లేక పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నప్పటికీ ప్రజలు కొనుగోలుకు మొగ్గు చూపడం లేదు. కొంత కాలం ఆగిన తర్వాత కొనుగోలు చేయవచ్చన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. అలాగే అనేక ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు కూడా ఉన్నాయి. వాటిని కొనుగోలు చేయడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. ఒకటి ఖరీదు ఎక్కువగా ఉండటం, మరొకటి హైడ్రాతో పాటు తెలియని భయం వెంటాడటమే.

ధరలు పెంచేయడంతో...

ఆంధ్రప్రదేశ్ లోని రాజధాని అమరావతిలోనూ సేమ్ సిట్యుయేషన్ నెలకొని ఉంది. కొత్తగా ఏర్పాటయిన చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి నిధులు కేట్టాయిస్తున్నా ఇక్కడ కొనేవారు లేరు. దీనికి ప్రధాన కారణం అమరావతి చుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలు ఒక్కసారిగా పెంచేశారు. గత ప్రభుత్వ హయాంలో కోటి రూపాయలు ఎకరా ఉన్న భూమిని ఇప్పుడు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు ధర పలుకుతుండటంతో కొనుగోలు చేయడానికి జంకుతున్నారు. దీంతో పాటు మరొక అనుమానం కూడా కొనుగోలుదారులను పట్టిపీడిస్తుంది. ఈ ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వస్తే మన పరిస్థితి ఏంటన్న ఆలోచన కూడా వెనక్కు లాగుతుంది. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులంటూ ప్రతిపాదన చేయడంతోనే గతంలో ఐదేళ్లు అమరావతిలో భూముల ధరలు పడిపోయాయి. అప్పటి నుంచి కొత్త ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న మీడియాలో హైప్ కనిపిస్తుందని కానీ, వాస్తవానికి కొనుగోళ్లు జరగడం లేదు.

ధరలు కొనుగోళ్లు జరగక....

మరొక కారణం ఇంకా రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం. భవన నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతినింది. ఇసుక కొరత కూడా ఒక కారణమని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు. దీంతో పాటు భూములపై కొందరి నియంత్రణ ఉండటంతో కూడా కొనుగోళ్లు జరగడం లేదని చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగం దారుణంగా పడిపోవడానికి ప్రధాన కారణం విశ్వాసం లేకపోవడమే. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విధానాలు మారడం వల్ల కూడా ఆ దెబ్బ రియల్ ఎస్టేట్ పై పడింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భూములు, అపార్ట్‌మెంట్లు కొనేవారు తక్కువయ్యారు. ఒకరు అరా మాత్రం కొద్దిగారేటు తక్కువగా వస్తే కొనుగోలు చేస్తున్నారు. మరి ఎంత కాలం ఈ పరిస్థితి ఉంటుందో చెప్పలేమని, అప్పటి వరకూ తాము ఈగలు తోలుకోవడమేనంటూ రియల్ వ్యాపారులు వాపోతున్నారు. ఇలా రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారినా రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రం దారుణంగా పడిపోయిందన్న లెక్కలు వినపడుతున్నాయి.

# సమిష్టి కృషితోనే సైబర్ నేరాలకు చెక్



రూ.1,099కే జియో కొత్త 4జీ ఫోన్లు

ఈ సదస్సు సందర్భంగా రిలయన్స్ జియో కొత్త 4జీ ఫోన్లను ఆవిష్కరించింది. జియో భారత్ వీ3, జియో భారత్ వీ4 పేరుతో విడుదల చేసిన ఈ 4జీ ఫోన్ల ధర రూ.1,099 మాత్రమే. రూ.123 నెలవారీ రీచార్జ్‌తో ఈ ఫోన్ల ద్వారా అపరిమిత వాయిస్ కాల్స్, 14 జీబీ డేటా లభిస్తుంది.

వొడాఫోన్ ఐడియాను గట్టెక్కిస్తాం

వొడాఫోన్ ఐడియా కంపెనీని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కిస్తామని ఐఎంసీ సదస్సులో పాల్గొన్న ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా అన్నారు. ఇప్పుడిప్పుడే కంపెనీ ఆర్థిక కష్టాల నుంచి బయటపడి కొత్త పెట్టుబడులతో ముందుకు వెళుతోందన్నారు.

స్పెక్ట్రం వేలమే కరెక్ట్

కృత్రిమ ఉపగ్రహాల ద్వారా టెలికాం సేవలు అందించే కంపెనీలు కూడా స్పెక్ట్రంను వేలం ద్వారానే పొందాలని ఆకాశ్ అంబానీ, ఎయిర్‌టెల్ చీఫ్ సునీల్ మిట్టల్ స్పష్టం చేశారు. అలాగే ఈ కంపెనీల నుంచి లైసెన్స్ ఫీజు వసూలు చేయాలన్నారు. అప్పుడే అన్ని కంపెనీలకు సమాన అవకాశాలు ఏర్పడతాయని మిట్టల్ తెలిపారు. అయితే ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మాత్రం ఈ సూచనను తోసిపుచ్చారు. ట్రాయ్ సూచించిన విధంగా ఈ కంపెనీలకు స్పెక్ట్రంను ప్రత్యేక కేటాయింపుల ద్వారానే కేటాయించాలన్నారు. ఈ విషయంలో అంబానీ, మిట్టల్ సూచన అసాధారణంగా ఉందన్నారు. ఉపగ్రహాల ద్వారా మన దేశంలో టెలికాం సేవలు అందించేందుకు మస్క్ నాయకత్వంలోని 'స్టార్ లింక్' కంపెనీ కూడా దరఖాస్తు చేసింది.

# రూ.2 లక్షల పెట్టుబడికి రూ.కోటి ఆఫర్ రంగంలోకి సిండికేట్లు



దీంతో అంత స్థోమత లేనివారిపై సిండికేట్లు ఒత్తిడి తెలుస్తున్నారు. షాపు వదిలిస్తే రూ.కోటి నుంచి రూ.1.2 కోట్ల వరకు ముట్టచెబుతామని అంటున్నారు. దీంతో పాటు ప్రతి నెలా రూ.15 వేలు గుడ్ విల్ కింద ఇస్తామని హామీ ఇస్తున్నారు. ఆకర్షణీయంగా ఉన్న ఈ ఆఫర్లకు షాపులు దక్కిన కొందరు సామాన్యులు ఆలోచనలో పడ్డారు. రూ.2 లక్షలతో మద్యం షాపునకు దరఖాస్తుకున్న వారికి ఇప్పుడు రూ.కోటి రాబడి వచ్చిందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మద్యం షాపులు దక్కిన సామాన్యులపై సిండికేట్లు కన్నేశారు. కొందరు ప్రత్యక్షంగా బెదిరింపులకు పాల్పడుతుంటే, మరికొందరు కిడ్నాప్ లకు సైతం వెనకాడడంలేదు. ఆఫర్లు ఇస్తూ షాపులు వదిలేయాలని ఒత్తిడి చేస్తున్నారు. కొందరు భారీగా డబ్బు ఆఫర్ చేస్తుంటే...మరికొందరు ఎంతో కొంత ఇస్తామంటున్నారు. కోట్లు కురిపించే లిక్కర్ వ్యాపారం అంటే ఆ మాత్రం ఉంటుందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. దరఖాస్తుల సమయంలోనే ఎమ్మెల్యేల తరఫున సిండికేట్లు భారీగా రంగంలోకి దిగారని ప్రచారం జరిగింది. సీఎం చంద్రబాబు హెచ్చరించినా...కొందరు ఎమ్మెల్యేలను తమ అనుచరులతో భారీగా దరఖాస్తులు చేయించారు. లక్కీ డ్రాలో లక్కు కలిసిరాకపోవడంతో... ఇప్పుడు మరో మార్గంలో షాపులు దక్కించునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మద్యం షాపుల లాటరీలో లక్కు కలిసొచ్చిన వాళ్లు చిందులేస్తుంటే, షాపులు రానివారు నిరాశపడుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో తమ బాధ చెప్పుకుంటున్నారు. ఓ ఔత్సాహికుడు ఎక్స్ చేసిన ట్వీట్ వైరల్ అవుతుంది. తాను, తన మిత్రులు ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం రూ.7.16 కోట్లతో దరఖాస్తు చేసుకున్నామని ట్వీట్ చేశారు. ఎన్ని లైసెన్సులు వచ్చాయనేదీ పక్కన పెడితే.. మొత్తం 358 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేశామన్నారు. లాటరీలో 10 మద్యం దుకాణాలు మాత్రమే వచ్చాయని చెప్పారు. డబ్బులు పోయినందుకు మాత్రం బాధ లేదని, రాష్ట్రాభివృద్ధి కోసం ఏడు కోట్లు విరాళం ఇచ్చామని గర్వంగా ఫీలయ్యామని ట్వీట్ చేశారు.

లిక్కర్ సిండికేట్లు రంగంలోకి దిగారు. లక్కీ డ్రాలో మద్యం దుకాణాలు దక్కించుకున్నవారిని సిండికెట్లు బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. వ్యాపారం ఎలా చేస్తారో చూస్తామంటూ వార్నింగ్ ఇస్తుండడంతో లాటరీ విజేతలు భయాందోళనకు గురవుతున్నారు. లైసెన్స్ ఫీజు చెల్లిస్తే తర్వాత దౌర్జన్యంగా షాపు గుంజుకుంటే తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. మద్యం వ్యాపారంలో కచ్చితంగా వాటా ఇవ్వాలని, లేదంటే వ్యాపారం సాగనివ్వమని హెచ్చరిస్తున్నారు సిండికెట్లు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలు, కడప, పల్నాడు జిల్లాల్లో ఇప్పటికే బెదిరింపుల సార్ట్ అయ్యాయని సమాచారం. దీంతో షాపులు దక్కించుకున్న వారికి ఆనందంలేకుండా పోయింది. లైసెన్సులు వచ్చినా ఫీజులు చెల్లించాలా? వద్దా? అనే డౌట్ లో పడ్డారు. ఈ విషయం సీఎం చంద్రబాబు వరకూ వెళ్లడంతో లైసెన్సులు దక్కించుకున్నవారిని ఇబ్బంది పెడితే ఎవరినీ ఉపేక్షించమని వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# దడ పుట్టిస్తున్న రైలు ప్రమాదాలు



ఢీకొట్టిందన్నది రైల్వే ఉన్నతాధికారుల కథనం. ఈ ప్రమాదంలో 12 కోచ్‌లు పట్టాలు తప్పగా రెండింటికి నిప్పంటుకుంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడం సంతోషించదగిన విషయం. పండగ పూట జరిగిన ఈ ప్రమాదం కారణంగా వేలాది ప్రయాణికులు సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేక నానా అవస్థలూ పడ్డారు. అది అలా ఉంచితే, గత ఏడాది జూన్ నెలలో ఒడిశాలోని బాలసోర్ జిల్లా బాహానగా రైల్వే స్టేషన్ సమీపంలో సరిగ్గా ఇదే విధంగా ప్రమాదం జరిగింది. సిగ్నల్ ఉన్నప్పటికీ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు మెయిన్ ట్రాక్ నుంచి లూప్ లైన్‌లోకి మళ్లి, అక్కడ నిలిచిఉన్న గూడ్సు రైలును వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కొన్ని బోగీలు పక్కనున్న ట్రాక్ మీద పడటంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న యశ్వంత్‌పూర్– హౌరా ఎక్స్‌ప్రెస్ కూడా ప్రమాదానికి గురైం ది. ఈ దుర్ఘటనలో 290 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ శతాబ్దంలో జరిగిన అతి ఘోర ప్రమాదాలలో ఒకటిగా పరిగణిస్తున్న ఒడిశా రైలు ప్రమాదం నుంచి రైల్వే శాఖ పాఠాలు ఏమీ నేర్చుకోలేదనడానికి కవరైపెట్టై ప్రమాదమే తాజా ఉదాహరణ. భారతీయ రైల్వే వ్యవస్థ రానురాను పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా మారుతోందనడానికి ఉదాహరణలు కోకొల్లలు. ప్రతి రోజూ రెండున్నర కోట్లమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే భారతీయ రైళ్లలో ప్రయాణికులకే కాదు, వాటిని నడిపే లోకో పైలట్లకు సైతం కనీస సౌకర్యాలు మృగ్యమవుతున్నాయి. పని గంటల భారం, రైల్వే రెస్ట్ రూముల్లో సౌకర్యాల లేమి వంటి సమస్యలు వారి పనితీరుపై ప్రభావం చూపిస్తున్నాయి. లోకో పైలట్లపైనే కాదు, ఇతర సిబ్బందిపైనా పని భారం పెరుగుతోంది. ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న వేలాది పోస్టులను భర్తీ చేయకపోవడంతో సిబ్బందిపై పెనుభారం పడుతోంది. ఇక



నాసిరకం సిగ్నలింగ్ వ్యవస్థ గురించి, అరకొరగా జరుగుతున్న ట్రాక్‌ల నిర్వహణ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. బ్రిటిష్ కాలంనాటి రైలు పట్టాలను పునరుద్ధరించవలసిన అవసరం ఉన్నా, ఆ దిశగా చేపడుతున్న చర్యలు అంతంతమాత్రమే.

వాస్తవానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రైలు ప్రమాదాల నివారణకు రకరకాల అధునాతన పద్ధతులను రైల్వే శాఖ రూపొందించుకున్నా, వాటి అమలులోనే నిర్లక్ష్య వైఖరి ద్యోతకమవుతోంది. పొగమంచులో లోకో పైలట్లకు నావిగేట్ చేసేందుకు సహకరించే జిపిఎస్ ఆధారిత ఫాగ్ పాస్ పరికరం, లోపభూయిష్టమైన పట్టాలను గుర్తించేందుకు అల్ట్రాసోనిక్ ఫ్లా డిటెక్షన్ విధానం, పాయింట్లు, సిగ్నళ్లను నియంత్రించేందుకు ఇంటర్ లాకింగ్ సిస్టమ్ వంటివన్నీ రైల్వే శాఖ అభివృద్ధి చేసినవే. వీటన్నింటిలోనూ ముఖ్యమైనది 'కవచ్'. 2011 12లో అమలులోకి వచ్చిన ట్రెయిన్ కొలీజన్ అవాయిడెన్స్ సిస్టమ్‌నే ఇప్పుడు కవచ్‌గా వ్యవహరిస్తున్నారు. రెడ్ సిగ్నల్ పడినప్పుడు రైలు ముందుకు వెళ్లకుండా ఉండటం, కవచ్ వ్యవస్థ కలిగి ఉన్న రెండు రైళ్లు ఢీకొనకుండా నివారించడం, అత్యవసర పరిస్థితుల్లో ఎస్ఓఎస్ మెస్సేజులు పంపించడం వంటివన్నీ పొందుపరచిన కవచ్‌ను.. రైలు ప్రమాదాల నివారణకు కచ్చితత్వంతో పనిచేసే వ్యవస్థగా చెప్పుకోవచ్చు.

కానీ, ఈ విధానాన్ని అమలు చేయడంలో రైల్వే శాఖ ఉదాసీన వైఖరే ప్రమాదాలు పెచ్చుమీరడానికి కారణమవుతోంది. మన దేశంలో రైలు మార్గాల పొడవు 68 వేల కిలోమీటర్లయితే, ఇప్పటివరకూ కవచ్ ఏర్పాటైన దూరం 1455 కిలోమీటర్లు మాత్రమే. మరో మూడువేల కిలోమీటర్ల రైలు మార్గంలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకునే రైల్వే మంత్రిత్వశాఖ ఇప్పటికైనా కళ్లు తెరవాలి. సౌకర్యాల లేమితో, తరచూ చోటు చేసుకుంటున్న ప్రమాదాలతో రైల్వే శాఖపై ప్రయాణికులలో పెరుగుతున్న అపనమ్మకానికి అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు చేపట్టడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

## ఆసుపత్రులలో అవసరమైన పరికరాల ప్రతిపాదనలు రూపొందించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి – మహంకాళి, (శుభోదయం న్యూస్): గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరైన 18 ఆరోగ్య సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పి.హెచ్.సి లు, సబ్ సెంటర్ల పరిధిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, సామాగ్రి, మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను సమర్పించాలని, అవసరమైన నిధులను కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. మన జిల్లాలో ఉన్న 18 పి.హెచ్.సి లకు గాను ఇప్పటి వరకు 8 పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందాయని, మిగిలిన పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా 3 ఆరోగ్య సబ్ సెంటర్ల ఉన్న ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ మరో 25 ఆరోగ్య సబ్ సెంటర్లకు వచ్చేలా చూడాలని, దీనికి పాటించాల్సిన అంశాలు, అవసరమైన సామాగ్రి, కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పై సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న సామాగ్రి,ఏక్కడ అవసరమైన వైద్య పరికరాల పై కూడా నివేదిక తయారు చేయాలని, క్రమ పద్ధతిలో మంజూరు చేసి అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : మహంకాళి అక్టోబర్ -17: మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని కలెక్టర్ తెలిపారు.మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు ప్రకాష్ సునీత ,పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతున్న లైబ్రరీ సైన్స్, సైకాలజీ కోర్సులు కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం వడ్లూరి రామచంద్రం



రామగుండం, మండలం రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ,పీజీ కోర్సులకు అడ్మిషన్లకు అక్టోబర్ 30 చివరి తేదీ అని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ వడ్లూరి రామచంద్రం తెలిపారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు బి ఎల్ ఐ సి, ఎం ఎల్ ఐ సీ, సైకాలజీ కోర్సులపై అత్యధిక శాతం విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. లైబ్రరీ సైన్స్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ లో గ్రంథాలయాలలో, గురుకులాలలో, విశ్వవిద్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలలో, ఆదర్శ పాఠశాలలో మరియు ప్రభుత్వ శాఖలలో లైబ్రరీ ఉద్యోగ అవకాశాలు అత్యధికంగా ఉండడంతో లైబ్రరీ కోర్స్ పై విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా సైకాలజీ, కంప్యూటర్ సైన్స్, మాస్టర్ ఆఫ్ జర్నలిజం, పీజీ కోర్సులపై విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల కొరకు ఆఫ్లైన్లో,ఆన్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మిగతా వివరాలకు 8341385000 సంప్రదించండి.

## కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



రామగుండం, మండలం రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్): హైదరాబాదులో గురువారం రోజున తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను కలిసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తెగించి పోరాటం చేస్తు బీ ఆర్ ఎస్ కు పునర్వైభవం తీసుకురావాలని కృషి చేస్తున్నా కేటీఆర్ కు రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## కార్మికుల మధ్య ఐక్యత కోసమే బడా ఖానా కార్యక్రమం



రామగుండం, మండలం రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్) : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ప్రతి గని పై బడా ఖానా ఈరోజు ఆర్ జి1 జిఎం ఆఫీస్ లో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేర్కొన్నారు. ఈ మేరకు రామగుండం సింగరేణి సంస్థ 1 జీఎం ఆఫీస్ పై జరిగిన బడా ఖానా కార్యక్రమం అనంతరం నాయకులు



మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సుమారు 400 కోట్ల నిధులు తెప్పించారని అన్నారు. గత ప్రభుత్వం సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటకు నిధులను ఇచ్చేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో సింగరేణి కార్మికుల నివాసాలకు మంచినీరు అందించడంతోపాటు 20 కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ సీఎండీ బలరాం తో మాట్లాడి కార్మికుల నివాసాల మధ్య రోడ్లను వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. సింగరేణిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఇక్కడున్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వాళ్ళ బాబును ఒప్పించి సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా ఇప్పించారన్నారు. అదేవిధంగా మిగులు లాభాల తో ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఇదే క్రమంలో ఇటీవల పీసీ పటేల్ కంపెనీలో స్థానికేతరులను పంపించివేసి స్థానికులకు అవకాశం కల్పించామన్నారు. అదేవిధంగా ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ వంటి పరిశ్రమలలో కూడా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి 1 జిఎం లలిత్ కుమార్ గారు మరియు పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, శ్రీనివాస్ గారు, ఏ ఐ టి యు సి పిట్ సెక్రెటరీ రాజు, ఆఫీసర్స్ అసోసియేషన్ కిరణ్ బాబు, సంబంధిత అధికారులు కార్మికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పెంటర్లు వివిధ ఇవ్వగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన..... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్ చెరువు "రాజ్ కమల్ ట్రాన్స్ పోర్ట్" గణేష్ గడ్డ రుద్రారం పటాన్ చెరువు నియోజకవర్గం ఇండస్ట్రీ ఏరియాలో ఎస్.కె ఇబ్రహీం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది...ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ డ్యూటీ నుంచి తీసివేయడం జరిగింది... ఇబ్రహీం అనే కార్మికుడికి రావలసిన గత సంవత్సరం 2023, నవంబర్, డిసెంబర్, రెండు నెలల వేతనం 60/- వేల రూపాయలు ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ కార్మికుడు ఇబ్రహీం నీ ఏదోరకంగా మభ్యపెడుతూ పంపించేవారు, కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, రాజ్ కమల్ ట్రాన్స్ పోర్ట్, కంపెనీ దగ్గరికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి కార్మికునికి రావలసిన నవంబర్, డిసెంబర్ 2 నెలల వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికుడు కి రావలసిన 60/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు ఎస్.కె ఇబ్రహీం మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎంఈఓకి వినతి పత్రం.. మాదిగ జన చైతన్య సమితి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్




గోదావరిఖని టౌన్, రిపోర్టర్ – సురేష్, (శుభోదయం న్యూస్): రామగుండం పట్టణంలో గురువారం రోజున మాదిగ జన చైతన్య సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ రామగుండం ఎంఈఓ గడ్డం చంద్రయ్య ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. గోదావరిఖనిలోని పలు ప్రవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని వాటిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది గోదావరిఖనిలో పలు ప్రైవేటు పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడం,ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి కొన్ని పాఠశాలలకు పర్మిషన్లు కూడా గందరగోల పరిస్థితిల మధ్యన నడుస్తున్నాయి. గోదావరిఖని పట్టణంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు పై అధికారుల మాటలు లెక్కచేయకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ వెంకటేష్ మరియు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్ – సురేష్, (శుభోదయం న్యూస్): రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతిఉత్సవాలు పూలమాలవేసి నిర్వహించారు. పాల్గొన్న మేయర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ ,అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత: రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని వినూతన కళతో చాయ్ పత్త (టీపొడి) ఉపయోగించి వాల్మీకి అద్భుత రూపాన్ని రూపొందించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతు ప్రతి హిందువు ఇంటిలో రామాయణ గ్రంథం వుండాలన్నారు. ఇంట్లో అందరూ చదవాలి ముఖ్యంగా యువత చదవాలి రామాయణాన్ని చదవాలన్నారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే అది రామాయణంతోనే అని అన్నారు. పితృవాక్య పరిపాలన, ఒకే భార్య, ఒకే బాణం, ఒకే మారు అనేది రామాయణం నుంచే వచ్చిందన్నారు. పక్షి దుఃఖం చూసి జాలువారిన శ్లోకంతో బోయవాడు మహాకవి వాల్మీకిగా రూపుదాల్చి అద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావులు వాల్మీకి మహర్షి అన్నారు. మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడి దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకు మర్చిపోరాన్నారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామివారి రథోత్సవం....



రాజన్న సిరిసిల్ల జిల్లా టౌన్ రిపోర్టర్ – సంతోష్ (శుభోదయం న్యూస్ ): సిరిసిల్లలో శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆనవాయితీగా సాంప్రదాయ బద్ధంగా గత 700 సంవత్సరాల నుండి అత్యంత వైభవంగా తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల మాదిరిగా జరుగుతున్నటువంటి సిరిసిల్ల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరై రథోత్సవంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథకంలో ముందుకుపోయి పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రజలకు అందరికీ అందేలా మరియు లోక కళ్యాణార్థం జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు ఆది శ్రీనివాస్ తెలిపారు.

## వైభవంగా వనదుర్గమ్మ పల్లకిసేవా





పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం వనదుర్గా క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవా నిర్వహించారు.రాజగోపురం,శివాలయం మీదుగా ఈపల్లకీ సేవా నిర్వహించబడింది.ఇందులో భాగంగా అర్చకులు శంకర్ శర్మ,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్'లో శిథిలావస్థకు చేరిన ఇండ్లను పరిశీలించిన కౌన్సిలర్లు



జిన్నారం (శుభోదయం న్యూస్) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 4'వ వార్డ్ మరియు 15'వ వార్డులలో పూర్తిగా తడిసిన పలు ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ మేరకు శిథిలావస్థకు చేరిన ఇండ్లను కౌన్సిలర్లు సంతోష-లక్ష్మారెడ్డి నీహారిక-వరప్రసాద్ రెడ్డి లక్ష్మీనగర్లో స్వయంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా తక్షణమే శిథిలావస్థలో నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయించి వేరే చోటుకు తరలించి ఆ ఇండ్లను సీజ్ చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పొంచి ఉన్న ప్రమాదాన్ని తక్షణమే నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, స్థానికులు సతీష్, భాస్కర్, రాకేష్, సురేష్, రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించండి
## బిహెచ్ఎల్ ఉన్నతాధికారులను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



రామచంద్రాపురం (శుభోదయం న్యూస్) : ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల విషయంలో సంపూర్ణ సహకారం అందించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ ఉన్నతాధికారులను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం బిహెచ్ఎల్ పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారంలో బిహెచ్ఇఎల్ ఎస్టేట్



అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఈడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా మున్సిపల్ పరిధిలోని ఎం ఐ జి 2 పరిధిలో అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు, ఎం ఐ జి 2 ముఖ ద్వారం నుండి అన్నమయ్య కాలనీ మీదుగా బిమ్యక్ వరకు గల రహదారిని మూసివేశారని వెంటనే ప్రారంభించాలని, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు అనుమతించాలని కోరారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. సానుకూలంగా స్పందించిన బెల్ ఈడి త్వరలోనే సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికి కేటాయించండి
## జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని పరిశ్రమల నుండి కేటాయించబడిన సి.ఎస్.ఆర్ నిధులను స్థానిక గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో ఎమ్మెల్యే జిఎంఆర్ కలిసి పలు అంశాలపై విజ్ఞాపన పత్రం అందించారు. ప్రధానంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్చెరు మండలాల పరిధిలో గల వందలాది పరిశ్రమలు తమ లాభాల్లో కొంత భాగాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కి కేటాయించి, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ నిధులను స్థానిక అభివృద్ధికి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కేటాయించడం మూలంగా, పరిశ్రమలకు భూములు అందించి కాలుష్యం మూలంగా ఇబ్బంది పడుతున్న స్థానిక గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరం అవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పరిశ్రమలు నెలకొల్పిన గ్రామాల పరిధిలోనే సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు రాక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నూతన పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని తెలిపారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య సోదరుడు చెనికల మాధవరావు, సతీమణి జయమ్మ దంపతుల కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి అన్నపూర్ణ, ఒంగోలు పట్టణ వాస్తవ్యులు మోదుబోయిన లక్ష్మీనారాయణ సతీమణి ప్రభావతి దంపతుల కుమారుడు చిరంజీవి మనోజ్ కుమార్ ల వివాహ వేడుకలు బుధవారం రాత్రి ఒంగోలు పట్టణంలోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో చెనికల వారి ఆప్తమిత్రులు, శ్రేయోభిలాషి అయినటువంటి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఒంగోలు టిడిపి నాయకులు వై వి సుబ్బారావు,తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి మోరుబోయిన గంగరాజు యాదవ్, చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య,కృష్ణ,దారపనేని దేవరింటీ కృష్ణ, మిరియం సుబ్బరాయుడు , మానం మల్లికార్జునరావు, సుబ్బరాయుడునూతలపాటి వెంకటేశ్వర్లు అండ్ బ్రదర్ ,చెనికల మాల కొండయ్య (పెద్దాయన) నాగేశ్వరరావు, రమణ, శ్రీనివాసులు, బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ , చెనికల వారి కుటుంబ సభ్యులు, మోదు బోయిన వారి కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే
## లక్ష్యంగా సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మీ నరసయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామ పంచాయతీలో రెండు చేతి పంపులు మరమ్మతులకు గురవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవడంతో స్థానిక ప్రజలు మార్నేని రామకృష్ణ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన స్పందించి స్థానిక పంచాయతీ గ్రామ సర్పంచ్ కూ%శీ%డ్ల నాగేశ్వరి లక్ష్మీనరసయ్య దృష్టికి తీసుకు వెళ్లడం వెంటనే వారు స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి బోర్ మెకానిక్ రాజారత్నం పిలిపించి నూతన పైపులతో చేతిపంపు బోరు మరమ్మతులు చేపించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమం స్థానిక యువ నాయకులు మార్నేని రామకృష్ణ, చల్లా నాగయ్య, బ్రహ్మయ్య, తదితరులు పర్యవేక్షణ లో మరమ్మతులు చేసి ప్రజలకు చేతిపంపు బోరు నీళ్లు అందుబాటులోకి తెచ్చారు. స్థానిక గ్రామ పంచాయతీ ప్రజలు మహిళలు అభినందించారు.

## ఘనంగా దివంగత పోతుల రంగయ్య జయంతి




టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : టంగుటూరుకు చెందిన దివంగత ప్రముఖ వ్యాపారవేత్త పోతుల రంగయ్య 97వ జయంతోత్సవం స్థానిక కొండేపి రోడ్డులోని ఎస్ ఎల్ టి సి (పొగాకు ఫ్యాక్టరీ) ఆవరణంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పారిశ్రామికవేత్త పోతుల రామారావు తో పాటు పలువురు ప్రముఖులు రంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు కామని నాగ శ్రీను పమిడి సుబ్బానాయుడు చిడిపోతు వెంకటేశ్వర్లు లక్ష్మయ్య కోటేశ్వరరావు తులసిరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అర్బన్ షెల్టర్ హోమ్ ను ప్రారంభించిన మంత్రి సవితమ్మ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ పంచాయతీ నందు మెప్మా సహకారంతో సమత గ్రామీణ అభివృద్ధి విద్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్బన్ షెల్టర్ హోమ్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. గురువారం మడకశిర రోడ్డు లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన షెల్టర్ హోమ్ ను మంత్రి సవితమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా



మంత్రి మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి పెనుకొండకు వచ్చి వారి ప్రాంతానికి వెళ్ళుటకు ఇబ్బందికర పరిస్థితులు ఉన్నప్పుడు ప్రజలు ఈ షెల్టర్ హోమ్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సమత ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పెనుకొండ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందిందని ఈ ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుండి అనేకమంది వస్తు ఒకరోజు పెనుకొండ లోనే ఉండాల్సిన పరిస్థితి ఉన్నప్పుడు పేదలు అనేకమంది ఇబ్బందుల కు గురవుతున్నందున సమస్యను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ షెల్టర్ హోమ్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సెంటర్ హోమ్ ను పేద ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ కమిషనర్ జి. శ్రీనివాసులు, మెప్మా సీఎం ఎం హరినాథ్ రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సాధికభాను, సమత సభ్యులు వెంకటేశులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండగ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రాజుపాలెం, (శుభోదయం న్యూస్): పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బీరవల్లి పాయగ్రామంలోరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,సత్తనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు బుధవారం బీరవల్లి పాయ గ్రామంలోసి సి రోడ్డు శంకుస్థాపన, మినీ గోకులం శంకుస్థాపన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ,ఈఓఆర్ డి గ్రామ సర్పంచి పసుపులేటి వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, మాజీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇక వాల్మీకి జయంతిని
## రాష్ట్ర పండుగగా నిర్వహిస్తాం : మంత్రి డోల



టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : వాల్మీకి జయంతిని ఇక ముందు రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీర ఆంజనేయ స్వామి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణం అన్నారు. కుటుంబ బాంధవ్యాలు పరిపాలన అంశాలు సమాజానికి తెలిపారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇకముందు వాల్మీకి జయంతి రాష్ట్ర పండుగగా జరుపుతామన్నారు. ఇదిలా ఉండగా మధ్యతరగతి ప్రజలను ఆదుకుంటామని గత వైసిపి ప్రభుత్వ హయాంలో బీసీలకు అభివృద్ధి శూన్యం అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అన్నారు. అదేవిధంగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కోసం ఎన్నికల హామీలకు కట్టుబడి ఉన్నామన్నారు. బీసీలకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూ కసాని బాలాజీ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ తమిమ్ అన్సరియా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పెనుకొండలో ఘనంగా వాల్మీకి జయంతి
## పూలమాలవేసి నివాళులు అర్పించిన మంత్రి సవితమ్మ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బోయగేరి నందు మహర్షి వాల్మీకి విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి



సవితమ్మ మాట్లాడుతూప్రపంచానికి పవిత్ర రామాయణ కావ్యాన్ని కానుకగా ఇచ్చిన ఆదికవి మహర్షి వాల్మీకి అని, ఆదికవి రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి శ్రీవాల్మీకి మహర్షి అని మంత్రి సవితమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు, టిడిపి నాయకులు త్రివేంద్ర నాయుడు, రామలింగ, రఘు, కన్నా, బిజెపి నాయకులు రామకృష్ణ,పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,వాల్మీకి సంఘం నాయకులు మాజీ సర్పంచ్ లు అశ్వర్థనారాయణ, శ్రీనివాసులు, వాల్మీకి కులస్తులు ఇస్లాపురం పోతన్న, ఆంజనేయులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎప్పీగా బాధ్యతలు చేపట్టిన బాలసుబ్రమణ్యం




కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): కందుకూరు డీఎప్పీ గా నూతనంగా బాలసుబ్రమణ్యం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుంచం అందజేశారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):వలేటివారిపాలెం మండలం లోని వలేటివారిపాలెం, పోలినేనిపాలెం, శామీర్ పాలెం గ్రామం రైతు సేవా కేంద్రం నందు సమాచార హక్కు చట్టం 2005 పై మండల అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 నుంచి అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి



ఒక్కరు తమకు కావలసిన సమాచారాన్ని పొందవచ్చు అన్నారు, సమాచార హక్కు అనగా ఈ అధికారిక కార్యాలయం నుంచి అయినా పొందగలిగే హక్కు ఉంది అన్నారు అధికార యంత్రాంగంలో పారదర్శకత జవాబు దారి తరం తీసుకురావటం, అవినీతిని అరగట్టటం ప్రభుత్వ వారి విభాగాలు ప్రజలకు జవాబు దారిగా ఉండటం, సమాచారంలో పారదర్శకత ఉండటం ప్రభుత్వ కార్యాలయములో సమర్థవంతంగా నిర్వహించటం సమాచార హక్కు చట్టం ఉద్దేశం అన్నారు. వలేటివారిపాలెం మండలంలోని శామీర్ పాలెం మరియు పోలినేనిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి అనంతరం పోలినేనిపాలెంలో వరి నారుమడులు పరిశీలించి వాటిలో ఇనుప ధాతు లోపం గమనించటం జరిగింది దీని నివారణ చర్యలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలినేని పాలెం గ్రామ సర్పంచ్ అనుములు అమరేశ్వరి మరియు వ్యవసాయ ఉద్యానవన సహాయకులు వై ప్రభు, సురేష్, ఆఫ్రీన్, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## చిలమత్తూరులో ఘనంగా వాల్మీకి జయంతి





శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో - పోతులయ్య (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతి వాల్మీకి సంఘం నాయకులు ఘనంగా ఈ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షుడు బోయ జయచంద్ర పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి రిజర్వేషన్ సమితి చిలమత్తూరు మండల అధ్యక్షుడు తెగేపల్లి శ్రీనివాసులు, బీజేపీ మండల సీనియర్ నాయకుడు ఎస్ లక్ష్మీనారాయణ,యువ మోర్చా నాయకులు సంతోష్ రెడ్డి,వాల్మీకి సంగం నాయకులు మల్లికార్జున, సుధాకర, తుమ్మలకుంట మూర్తి,వాల్మీకులు పాల్గోన్నారు.

### విస్సన్నపేట గ్రామంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

### గ్రామ ప్రజలకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టిన ఉత్తరాంధ్ర బీసీ అధ్యక్షుడు కృష్ణం నాయుడు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన వాడచీపురుపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న, విస్సన్నపేట గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయము నందు, ప్రపంచానికి కానుకగా ఇచ్చిన రామాయణాన్ని, వ్రాసిన ఆదికవి మహర్షి వ్యాస మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేయడం జరిగింది. ఈ జన్మదిన వేడుకలో పాల్గొన్న గ్రామ ప్రజలకు, పండ్లు స్వీట్లు, స్వామి వారి కండువాలు పంచడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బిసి ఉపాధ్యక్షులు కే కృష్ణంనాయుడు, బీసీ మహిళా అధ్యక్షురాలు కె ఉమామహేశ్వరి, జిల్లా బీసీ అధ్యక్షులు మాసవరపు అప్పారావు, పెందుర్తి, ఎలమంచిలి, నియోజకవర్గ కన్వీనర్స్ మాసవరపు వెంకీ నాయుడు, గడ్డం అయ్యప్ప మండల కన్వీనర్, జి బాబురావు, మాసవరపు ఉమా, కే అప్పారావు, సమరత సేవా ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల పరవాడ కందధర్మ ప్రచారకులు వెన్నెల అప్పలనాయుడు, గ్రామ పెద్దలు, బీసీ మహిళలు, ఆటో యూనియన్ మాజీ ప్రెసిడెంట్ అప్పారావు, వాల్మీకి జయంతి వేడుకలో తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ, అభివృద్ధి పనులకు భూమి పూజ



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్ ): కదిరి నియోజకవర్గం తలుపుల మండలంలోని గ్రామపంచాయతీలలో అధ్యక్షతన ఏర్పాటుచేసిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ, శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్టహక్కు (ఆర్టీఐ) జిల్లా ,దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చొరవతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధికి రాష్ట్రంలోనే గ్రామాల్లో అత్యవసర సౌకర్యాలు మరియు మౌలిక వసతుల కల్పన కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 19వ ఆర్థిక సంఘం సిఫార్సులు మేరకు మొదటి విడతగా తొమ్మిది జిల్లా పంచాయతీలు,615 బ్లాక్,పంచాయతీలు,12, 853 గ్రామ పంచాయతీలకు 395,5091 కోట్ల షరతులు లేని గ్రాంట్లు మరియు 593 ,2639 కోట్ల షరతులతో కూడిన గ్రాంట్లు మొత్తం కలిపి 988.773 కోట్లను విడుదల చేసిన కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి నాయకులు మాట్లాడుతూ ఈ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా "పల్లె పండగ "కార్యక్రమంతో ప్రతి పంచాయతీని అభివృద్ధి చేసే దిశగా కదిరి ఎన్డీఏ కూటమి" శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకట ప్రసాద్" ఆదేశాల నేడు తలుపుల మండల పంచాయతీలకి సంబంధించి నిధులు వచ్చిన సందర్భంగా పంచాయతీలో ఉన్నటువంటి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈఇందులో భాగంగా తలుపుల మండలలొని అన్ని పంచాయతీలలో సిమెంట్ రోడ్ వేయడానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎండిఓ రాము నాయక్, ఉపాధి హామీ ఎంపీఓ ఎం హరున్ రషీద్ ,విఆర్ఓ మానస, అగ్రికల్చర్ వి ఏ ఏ అగ్రికల్చర్ పర్షియా ,ఉపాధి హామీ సిబ్బంది.గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ ,సచివాలయం సిబ్బంది.కూటమి కార్యకర్తలు, అభిమానులు,ఆ చుట్టుపక్క ప్రజలు పాల్గొన్నారు.

## అవిభక్త కవలలు వీణా - వాణి జన్మదిన వేడుకలు




స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): అవిభక్త కవలలు వీణా-వాణి 21 వసంతాలు పూర్తి చేసుకుని 22వ వసంతంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌లోని శిశు విహార్‌లోనే వీరికి ఏటా బర్త్? డే నిర్వహించేవారు. తొలిసారి వీరు తమ స్వగ్రామంలో కుటుంబసభ్యులు, బంధువుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వీరి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం. మారగాని మురళి-నాగలక్ష్మి దంపతులకు 2003 అక్టోబర్ 16న సూర్యాపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వీరు జన్మించారు. పుట్టుకతోనే వీరు రెండు తలలు అతుక్కుని జన్మించారు. వీరికి గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యుడు నాయుడమ్మ వైద్య చికిత్స అందించారు. వీరికి ఆపరేషన్? చేసి వేరు చేసేందుకు దేశ విదేశీ వైద్యులు వచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. విడదీయని వీరి బంధానికి సరిగ్గా నేటికి 21 ఏళ్లు పూర్తయ్యాయి. వీరు నీలోఫర్ ఆసుపత్రిలోనే 13 ఏళ్ల దాకా ఉన్నారు. తరువాత హైదరాబాదులోని స్టేట్ హోమ్ వీరికి నివాసంగా మారింది. గత 21 సంవత్సరాలుగా చైల్డ్ హోమ్?లోనే జన్మదిన వేడుకలను జరుపుకున్న ఈ కవలలు తొలిసారిగా తమ సొంతూరైన బీరిశెట్టి గూడెం గ్రామానికి వచ్చారు. సంక్లిష్టమైన సర్జరీ : వీణా-వాణిలకు శస్త్రచికిత్స చేసేందుకు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, లండన్ వంటి దేశానికి చెందిన వైద్యులు వచ్చి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే సర్జరీ సంక్లిష్టమైనది కావడంతో ప్రభుత్వం నుంచి అనుమతి రాలేదు. దీంతో వీరి ఆపరేషన్ అలాగే ఏళ్ల తరబడి నిలిచిపోయిందని తల్లిదండ్రులు వాపోయారు. ప్రస్తుతం వీరు యూసఫ్?గూడలోని స్టేట్‌హోంలో ఉంచారు. ఇరువురు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నారు.

## కైకలూరు రాయల్ క్లబ్ ఆధ్వర్యంలో మడోనా పబ్లిక్ స్కూల్ లో పుస్తకాల పంపిణీ



విజయవాడ(శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ కృష్ణారావు : గురువారం సాయంత్రం సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని గుణదల మడోనా మానసిక మూగ, చెవిటి విద్యార్థుల పాఠశాల నందు, కైకలూరు రాయల్ క్లబ్ అసోసియేషన్ తరపున 500 మంది విద్యార్థులకు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరావు, చేతుల మీదగా విద్యార్థులకు అకాడమిక్ ఇయర్ కు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ,జామెంట్రీ బాక్సులు కిట్లను అందజేయడం జరిగినది. మూగ చెవిటి విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలలు చాలా ముఖ్యమైనవి అని, ఈ పాఠశాలల్లో, విద్యార్థులకు వారి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యను అందిస్తారు అని. ఇక్కడి విద్యార్థులు వారు సాధారణ పాఠశాలల్లో అందుబాటులో లేని ప్రత్యేక శిక్షణ మరియు సదుపాయాలను పొందుతారు అని,ఇతర విద్యార్థుల మాదిరిగానే అన్ని విషయాలను బోధించడం కానీ, వారికి అనువైన పద్ధతుల ద్వారా, సాంఘిక నైపుణ్యాలు ఇతరులతో ఎలా సంభాషించాలో సహకరించాలో మరియు స్వతంత్రంగా ఉండాలో నేర్పించడం, సహాయక సాధనాలు వినికిడి సహాయకాలు, కంప్యూటర్లు మరియు ఇతర సాంకేతిక పరికరాలను ఉపయోగించడం, చికిత్స భాషా చికిత్స, వృత్తి చికిత్స మరియు ఇతర అవసరమైన చికిత్సలు అందిస్తారని. ఈరోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా వారు కష్టపడి చదివి దేశానికి, రాష్ట్రానికి, తల్లిదండ్రులకు, విద్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని మాత్రమే చెప్తున్నారు అని ఈ సెంట్రల్ నియోజకవర్గం లోని స్కూల్స్ కాలేజీలకు ఏ అవసరం వచ్చినా ముందుండి విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు కావలసినటువంటి ఎక్విప్మెంట్ తాను నియోజకవర్గ శాసన సభ్యులుగా అందించడానికి ముందు ఉంటానని ఈ సందర్భంగా ఈరోజు వీరికి పుస్తకాలు అందించడం అనేది చాలా సంతోషంగా ఉన్నదని బొండా ఉమా, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.రాయల్ క్లబ్ అసోసియేషన్ తరపున సుంకర కృష్ణ, వల్లభనేని సతీష్, కొమ్మినేని సురేష్, రామిశెట్టి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి ఘన నివాళులు



స్టేట్ బ్యూరో - కోటేశ్వరావు (శుభోదయం న్యూస్) ఎన్టీఆర్ జిల్లా: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో గురువారం ఉదయం మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వాల్మీకి రామాయణంగా పేరు గాంచిన వాల్మీకి మహర్షిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందని, ఈ తరం విద్యార్థిని, విద్యార్థులకు మరియు ప్రతి ఒక్కరికి నాటి మహర్షి వాల్మీకి లాంటి గొప్ప వ్యక్తులను వారు చేసిన పనులను తెలియజేయడం అవసరమని తెలియజేశారు.ఈ వేడుకలలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) సత్యకుమారి, అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా



రాజమహేంద్రవరం, అక్టోబర్ 17 (శుభోదయం న్యూస్), విలేఖరి - రవికుమార్: మున్సిపల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి జయకర్ మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూళ్ళలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్.జి.టి., పండిట్, పియిటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని..అప్గ్రేడ్ మరియు ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హులైన వారికి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని.మున్సిపల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల్లో అర్హులైన వారికి అర్బన్ ఎంఇఓలుగా నియమించాలనితెలిపారు.మున్సిపల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టి,మున్సిపల్ స్కూల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలని, మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించేలా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.అలానే జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. షరీఫ్ మాట్లాడుతూ యస్. సి. ఇ. ఆర్. టీ లో డిప్యూటేషన్ ప్రాతిపదికన అధ్యాపక పోస్టుల భర్తీ కోసం పాఠశాల విద్యాశాఖ విడుదలచేసిన నోటిఫికేషన్ లలో అర్హత కలిగిన మున్సిపల్ స్కూల్స్ ఉపాధ్యాయులను అనుమతించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ 24 తేదీన విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని తెలియజేశారు.రూపస్ రావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు గత ప్రభుత్వం పరిష్కరించకుండా వదిలేసిందని కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని కోరారు.మున్సిపల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారి సమస్యలకు సంబంధించిన ప్లే కార్డ్ లను ప్రదర్శించారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు గారికి మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్. రవిబాబు, ఈ. శ్రీమణి, రమేష్ బాబు, నగర అధ్యక్షులు జే.వి. అప్పారావు ప్రధాన కార్యదర్శి జె.వి.వి సుబ్బారావు, నరేష్ జెడి సుహాసిని ,తేజ విజయ్ కుమార్, ప్రసనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి ఘనంగా నివాళులు అర్పించిన... జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్





స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు(శుభోదయం న్యూస్ ):శ్రీకాకుళం : మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఘనంగా నివాళులు అర్పించారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముందుగా జ్యోతి వెలిగించిన అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. అప్పారావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మీనాక్షి, తదితరులు ఉన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, ఆర్ఐఓ దుర్గారావు, గిరిజన సంక్షేమ శాఖ ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, విద్యా శాఖ ఎడి లియాఖత్ అలీఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దారు కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



యర్రగొండపాలెం, మండలం రిపోర్టర్ - నారయణ, (శుభోదయం న్యూస్ ): భారతీయ సాహిత్యానికి ఆద్యుడు, మూల రామాయణ రచయిత ,మహాగాయిత్రీ వరప్రసాదితుడు మహర్షి వాల్మీకి అని యర్రగొండపాలెం మండలం డిప్యూటి తహాశీల్దారు నలగాటి మల్లిఖార్జున నాయుడు అన్నారు. యర్రగొండపాలెం తహాశీల్దారు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని రెవిన్యూ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి డిప్యూటి తహాశీల్దారు ముఖ్యఅతిధిగా పాల్గొని వాల్మీకి ఫోటోకు పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులుగా జన్మించిన ప్రతి ఒక్కరు అనుసరించే ఆదర్శకావ్యం రామాయణం రచించిన గొప్ప యోదుడు వాల్మీకి అని తెలిపారు.



బోయకులంలో పుట్టిన మహానీయుడు వాల్మీకి అని ఆయన జీవితం లోకానికే ఆదర్శమని కొనియాడారు. అంతటి గొప్ప వ్యక్తి కాబట్టే ప్రభుత్వాలు వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలను అదేశాలు జారీచెసిందన్నారు. ఈ కార్యాక్రమంలో ప్రజలతో పాటు %ఎ=వా% ప్రసాద్, రత్నం , మరియు మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## కణితి పాఠశాలను పర్యవేక్షించిన........ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్ల శ్రీనివాస రావు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్( శుభోదయం న్యూస్) : కణితి పాఠశాలను గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు పల్ల శ్రీనివాసరావు కణితి పాఠశాలకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 ఇయర్స్ బాల బాలికల నెట్ బాల్ టోర్నమెంట్ ను ఉద్దేశించి పర్యవేక్షణ చేశారు స్థానిక 87వ కార్పొరేటర్ అయినటువంటి బోండా జగన్నాథం ఈ టోర్నమెంట్ను కు కావలసినటువంటి మౌలిక సదుపాయాలను



అవసరాలను పై ప్రత్యేక దృష్టి సారించి శాసనసభ సభ్యులైన పల్ల శ్రీనివాసరావు బోండా జగన్నాథం తెలియజేయడం జరిగింది.ఈ టోర్నమెంట్ను దిగ్విజయంగా పూర్తి చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, గాజువాక శాసనసభ్యులు పల్ళ శ్రీనివాస్ రావు తెలియజేయడం జరిగింది. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలోనే సుమారు 300 స్కూళ్లలో అత్యధికంగా క్రీడల్లో రాష్ట్ర స్థాయి జాతీయస్థాయికు కనితి పాఠశాల నుండి ప్రాతినిధ్యం వహించడం వల్ల 180 పాయింట్లతో జిల్లాలోని ప్రధమ స్థానాన్ని కనితి పాఠశాల కైవసం చేసుకున్నందుకు స్థానిక శాసనసభ్యులు పల్ల శ్రీనివాసరావు మరియు స్థానిక 87వ కార్పొరేటర్ బోండా జగన్నాథం విద్యార్థులను పాఠశాల సిబ్బందిను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విజయరామరాజు, సత్తిబాబు, వర్రే రాంబాబు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,సూరిశెట్టి పెంటారావు, పోతల కృష్ణ,జాన్ రమేష్,భాగ్యలక్ష్మి, ఇందిరా ప్రియదర్శిని,దాలయ్య, మూర్తి,కళ్యాణ్ చక్రవర్తి, ఆదినారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జి వి ఎస్ ఎం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో..... ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడు నందు తెలుగు విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆటవికుడైన రత్నాకరుడు వాల్మీకి మహర్షిగా మారిన వృత్తాంతాన్ని వివరించారు. తెలుగు అధ్యాపకుడు వై సుధాకర బాబు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్య ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శం



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏపీటీడబ్లూఆర్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో పలువురు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ జగదానందకారకుడు, సకల గుణాభిరాముడు, ధర్మతేజోమయి శ్రీరామచంద్రుని దివ్య చరిత్ర రామాయణ కావ్యం, శ్రీరామ నామ మాధుర్యాన్ని మనకు అందించి శ్రీరాముని కీర్తి పరిమళాలను ముల్లోకాలలో గుబాళింపజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి చిరస్మరణీయుడు అన్నారు. ఓ మనిషి నైతిక జీవితం ఎలా గడపాలో మార్గనిర్దేశం చేసే మానవ ధర్మాలు అన్నింటినీ రామాయణ కావ్యంలో వాల్మీకి చక్కగా విశదపరిచారన్నారు. తన కావ్య రచనలో విలువైన సత్యాలను పొందుపరిచిన రామాయణ కావ్యాన్ని అందరూ చదివి అందులోని నీతిని అవలోకనం చేసుకుని కొంతయినా ఆచరించగలిగితే అదే మహాకవికి నిజమైన నివాళియని పేర్కొన్నారు. ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు గోరంట్ల లింగయ్య మాట్లాడుతూ ఆధునిక సమాజంలో నిత్యం మనం ఉపయోగించే కార్యనిర్వహణ కౌశలం, వ్యూహ రచనా నిర్మాణం మొదలైన వాటికి రామాయణ రచన నిధి వంటిదని అన్నారు. భారతీయ సంస్కృతి, సాహిత్యానికి వాల్మీకి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించిన వాల్మీకి అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడన్నారు. ఆధ్యాత్మికతకు వాల్మీకి మహర్షి చేసిన సేవలను ప్రతిబింబించే రామాయణ కావ్యం రచించి శ్రీరాముడి జీవితాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచేలా చేసిన మహర్షి వాల్మీకి భారతీయ సమాజానికి జ్ఞాన నిధి అన్నారు. కార్యక్రమంలో భాగ్యమేరీ, సర్తాజ్ బేగం, కృష్ణ నాయక్ పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడమే విజయ దీపం లక్ష్యం




విజయవాడ, సెంట్రల్ రిపోర్టర్ కృష్ణారావు (శుభోదయం న్యూస్ ): నేటితరం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపడానికి సుజనా ఫౌండేషన్, క్రిస్ప్ సంస్థలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. సుజన ఫౌండేషన్ మరియు క్రిస్ప్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ లు అంగన్వాడీలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో గురువారం ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్లో విజయ దీపం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ దీపం కార్యక్రమం కింద చేపట్టే కార్యక్రమాల బ్రోచర్ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ పది మంది విశ్రాంత ఐఏఎస్ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్వాడీ లు, పాఠశాలల్లోని బాల బాలికలు, టీచర్లు, అందరి అవసరాలకు అనుగుణంగా సరికొత్త విద్యా విధానానికి రూప కల్పన చేశారన్నారు. విద్యార్థుల శక్తి, సామర్థ్యాలను వెలికి తీసి వారికి ఇష్టమైన రంగాల్లో, రాణించేలా ప్రోత్సహించడం తద్వారా వారి జీవన జీవన నైపుణ్యాలను మెరుగుపరిచి వారికి ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా సుజాన ఫౌండేషన్, క్రిస్ప్ సంస్థలు కృషి చేస్తాయన్నారు. విజయవాడ వెస్ట్ ను బెస్ట్ గా తీర్చి దిద్దరం తన లక్ష్యమన్నారు..ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా పశ్చిమ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా చేపడుతున్న విజయ దీపం కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు. ఈ విజయ దీపం కార్యక్రమం ద్వారా ప్రైమరీ పాఠశాల, హై స్కూల్ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించి వారిలోని ప్రతిభా పాటవాలను గుర్తించి వారికి ఇష్టమైన రంగంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాల కల్పనె ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకునేలా ప్రోత్సహించడం, వ్యాపార అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో 35 కోట్ల మంది పేదలు దారిద్ర్య రేఖ నుంచి బయటికి వచ్చారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా ప్రజలు అనేక చోట్ల దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవల కృషి తో పాటూ ప్రజల సహకారం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించొచ్చు అన్నారు. సమిష్టిగా విజయ దీపం కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలో, దేశంలో పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ సుజనా ఫౌండేషన్ , క్రిస్ప్ సంస్థలు స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. ప్రధాని మోడీ దేశ ప్రజల్లో మార్పు తీసుకురావాలని ఎంతో కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. సమాజాభివృద్ధికి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు. పౌష్టిక ఆహార లోపం వలన శిశువుల మరణాలు జరుగుతున్నాయని అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వాలు అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ పిల్లల్లో మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నేత సోము వీర్రాజు మాట్లాడుతూ సుజనా ఫౌండేషన్ ద్వారా శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు, అంగనవాడి సెంటర్ల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసుజనా ఫౌండేషన్ సీఈవో పివి రావ్ , సుజనా ఫౌండేషన్ సలహాదారు వి శ్రీనివాసరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారులు క్రిస్ప్ ఫౌండర్ కన్నెగంటి సంధ్యారాణి, వేణుగోపాల్ రెడ్డి, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, టిడిపి నేత నాగుల్ మీరా, జనసేన నేత అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ రెవెన్యూ ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు, సిబ్బంది కీలక పాత్రధారులే..

### మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



ధర్మవరం, నియోజకవర్గ ఇంచార్జ్ - గోవర్ధన రెడ్డి (శుభోదయం న్యూస్):ధర్మవరం మున్సిపల్ రెవెన్యూ ఆదాయం పెంచుటలో అధికారులు సిబ్బంది కీలక పాత్రధారులు అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులతో ఆస్తిపన్ను నీటి పన్ను సేకరణలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తక్కువ అంచనా వేసిన ఆస్తులను గుర్తించేందుకు సర్వే నిర్వహించాలని, ఆదాయ లీకేజీని నిరోధించేందుకు పన్నులు విధించాలని, పన్నుల సేకరణలో సామర్థ్యాన్ని తప్పక పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్ను సేకరణను సరళతరం చేయడంలో ఆదాయమును పెంచడంలో సమర్థవంతమైన పరిపాలనలో దోహదం అవుతుందని తెలిపారు. మొండి బకాయిల విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని తెలిపారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం రామస్వామి తండా కు చెందిన బి కె లక్ష్మా నాయక్ అనారోగ్యం కారణంగా గుండె పోటు తో గురువారం మృతి చెందడం జరిగింది విషయం తెలిసిన వెంటనే హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, మహిళా ప్రతినిధి కనావత్ హేమలత భాయ్ తన వంతు నగదు సహాయం రూ 5 వేలు అందచేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కుటుంబానికి ఆమె భరోసా కల్పించారు.

## ప్రెస్ క్లబ్ పట్ల ఏకపక్ష నిర్ణయాలు తగవు

### జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సభ్యులు



ధర్మవరం, నియోజకవర్గ ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో పాత్రికేయుల కోసం 2014 అప్పటి ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ను ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ,వర్కింగ్ జర్నలిస్టులు అందరూ వినియోగించుకోవడానికి కేటాయించడం జరిగింది. అయితే ఇటీవల కొంతమంది ప్రెస్ క్లబ్ పట్ల ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని,ఎవరో నలుగురు కోసం ప్రెస్ క్లబ్ ను స్వాధీనం చేసుకుని,వర్కింగ్ జర్నలిస్టుల పట్ల అమానుషంగా వ్యవహరించడం సరి అయింది కాదని కొంతమంది అజమాయిషి చలాయించడం సరైన విధానం కాదని, ప్రెస్ క్లబ్ అంటేనే అందరూ వినియోగించుకోవాల్సిన భవనం అని అర్థం. అయితే తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రెస్ క్లబ్ అనే దానిని మాకోసమే ఇచ్చారు మేము మాత్రమే ఉండాలి ఎవరు కూడా మాకు అడ్డు చెప్పకూడదు, మేము ఏది చేస్తే అదే శాసనం అనే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సభ్యులు సూచిస్తున్నారు. ప్రెస్ క్లబ్ పట్ల ఇదే ధోరణి వ్యవహరిస్తే వర్కింగ్ జర్నలిస్టులు అందరూ కలిసి ఎంతటి నిర్ణయాన్ని అయినా తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. పత్రికా వ్యవస్థలో సంస్థలు ఇచ్చినటువంటి ఐడెంటి కార్డు, మరియు సంస్థల ద్వారా ఇచ్చినటువంటి కలెక్టర్ అక్రిడేషన్, ఇవి రెండూ కూడా పరిగణలోకి తీసుకుంటూ, ఐడెంటి కార్డు అక్రిడేషన్ రెండు లేని పాత్రికేయులను వర్కింగ్ జర్నలిస్టులుగా పరిగణించి, అందరి సమక్షంలో ఓటింగ్ నిర్వహించి, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అందరి తోడ్పాటును తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వీటి అన్నింటిని పక్కనపెట్టి ఎవరో కొంతమంది చెప్పిందే వేదమని, తోటి పాత్రికేయులు పట్ల అగౌరవంగా అమానుషంగా వ్యవహరిస్తూ ఉండడం మంచిది కాదని భావిస్తున్నాం. మరొక్కసారి ఇలాంటి విభేదాలకు, అసూయలకు, వివక్షత చూపించడం మంచిది కాదని, అందరి మంచి కోరుతూ అందరి అభివృద్ధి కోసం కలిసిమెలిసి పని చేయాల్సిన అవసరం మన పట్ల ఉంది. కావున పాత్రికేయ మిత్రులందరు దీనిని గ్రహించి ముందుకు వెళ్తారని ఆశిస్తున్నాం.

## నదీ పరివాహ ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయండి : మండల తాసిల్దార్



సిద్ధవటం, మండలం విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): గత మూడు రోజులుగా తుఫాన్ కారణంగా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పెన్నా నదిలో నీటిమట్టం పెరుగుతుందని సిద్ధవటం మండల లోతట్టు పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని గురువారం తన కార్యాలయంలో సిద్ధవటం మండల తాసిల్దార్ మురాద్వావలీ రెవిన్యూ సిబ్బందికి తెలియజేశారు జంగాలపల్లె గాండ్లపాలెం ఆకుల వీధి వంతాటి పల్లె ఎస్ రాజంపేట జ్యోతి వెంకటాయపల్లె తదితర పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు వర్షాల కారణంగా గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా చూడాలని పల్లె ప్రాంతాల్లో వర్షాల కారణంగా ఉన్న అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి గ్రామ సర్పంచ్ సహకారంతో పూర్తిగా తొలగించాలని పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ ప్రసాద్ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత సమస్యల పరిష్కారం కోసం తరలిరండి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం చేనేత సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19వ తేదీన పట్టణంలోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ ఆత్మీయ సమావేశానికి చేనేత జోలి శాఖ రాష్ట్ర మంత్రి సవిత, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ రానున్నారని పట్టు చీరల తయారీ, వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, గౌరవ అధ్యక్షులు కలవల రాంకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్బిఐ కాలనీలోని జయశ్రీ స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని వారు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2047 లో అభివృద్ధి పథంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూసుకు వెళుతున్నారని, ఇందులో భాగంగానే వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ రెండవ స్థానంలో దేశంలో ఉందని, ఈ చేనేత పరిశ్రమను అన్ని రకాలుగా ఆదుకునేందుకు భద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృత నిక్షయముతో ఉన్నారని, ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా చేనేత మంత్రికి తగిన ఆదేశాలు వచ్చినందున ఈనెల 19వ తేదీన ఆత్మీయ సమావేశాన్ని మారుతి రాఘవేంద్ర కళ్యాణ మండపంలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చేనేత కార్మికులు చేనేత పరిశ్రమ జీవన విధానమును మెరుగుపరుచుటకు నేరుగా చేనేత కార్మికులతో, చేనేత వ్యాపారస్తులతో మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. చేనేత మంత్రితో మన సమస్యలు తెలుపుకున్న తర్వాత వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అభివృద్ధి బాటలో ధర్మవరం నడిచేందుకు కృషి చేస్తారని వారు తెలిపారు. గతంలో ఇటువంటి మంత్రితో ఆత్మీయ సమావేశం ఎప్పుడు జరగలేదని, కావున ధర్మవరం ప్రజలు, చేనేత కార్మికులు, వ్యాపారస్తులు తదితర సంస్థలు పెద్ద ఎత్తున తరలి వచ్చినప్పుడే మన సమస్యలు పూర్తి దశలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశం అభివృద్ధికి బాట అవుతుందని, భవిష్యత్తుకు మరింత పునాది ఉండే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో చేనేతను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నేడు అందరిమీద ఉంది అని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా వ్యాపార పరంగా నేడు ధర్మవరం తీవ్ర సంక్షోభంలో ఉంది అని, వందల సంవత్సరాలుగా ధర్మారంలో చేనేత పరిశ్రమలు నమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపరను నివారించాల్సిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. రాజకీయ అండదండలతో పాటు ప్రభుత్వం కూడా మనకు అండలు ఉన్నప్పుడే కార్మికులకు, వీవర్స్ కు, వ్యాపారస్తులకు న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. మన సమస్యలను ఒక వినతి పత్రం ద్వారా చేనేత మంత్రి సవితమ్మకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను చేనేత పరిశ్రమ కూడా ఇవ్వాలని వారు తెలిపారు. అభద్రతాభావంతో నేడు ధర్మవరం పట్టణ వ్యాపారస్తులు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఎదుగుదల లేక, వేరే వృత్తి చేతకాక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. కావున ఈనెల 19వ తేదీన చేపట్టిన ఆత్మీయ సమావేశానికి పట్టణంలోని చేనేత కార్మికులు, వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలా ప్రభాకర్, పల్లా నవీన్ కుమార్, గడ్డం పార్థసారథి, నీలూరి శ్రీనివాసులు, గిర్రాజు శశిధర్, గుండా పుల్లయ్య, గుద్దటీ రాము తదితరులు పాల్గొన్నారు.

# పెన్నా నది పరివాహ ప్రాంతాలకు ఎవరు వెళ్ళవద్దు : ఎస్పై చిరంజీవి




సిద్ధవటం, మండల రిపోర్టర్ – జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్): సిద్ధవటం పెన్నా నిధిలో తుఫాన్ కారణంగా గత మూడు రోజుల నుండి ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాల కారణంగా పెన్నా నదికి భారీగా వరదనీరు చేరుకుంది లోకాజ్వే పూర్తిగా నీటిమట్టం అయిపోయింది మండల యంత్రాంగం లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు పెన్నా నది నందు నీటిమట్టం పెరగడంతో పరిసర ప్రాంతాలకు ఎవరు వెళ్లవద్దని సిద్ధవటం మండల ఎస్పై చిరంజీవి హెచ్చరిక జారీ చేశారు లోకాజ్వే వద్ద వరద నీరు వేగంగా ప్రవహిస్తూ ఉందని ఆ ప్రాంతాల వద్దకు ఎవరు వెళ్లవద్దని తెలియజేశారు కొత్త వ్యక్తులు ఎవరైనా పెన్నా పరిసర ప్రాంతాల్లో ఉంటే సమాచారం తెలపాలని ఆయన అన్నారు.

# రెవిన్యూ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



సిద్ధవటం, మండల రిపోర్టర్ – జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి మండల కేంద్రమైన సిద్ధోటం తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేశారు ఈ సందర్భంగా మండల తాసిల్దార్ మురాద్షావలీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరుగల మహెూన్నతమైన వ్యక్తి అని రామాయణాన్ని రచించినటువంటి వాల్మీకి జయంతి వేడుకలు గ్రామ గ్రామాన జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరు కూడా ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పత్తికొండ ఎమ్మెల్యే : కేయి శ్యామ్ కుమార్



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని క్రిష్ణగిరి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మర్రి శ్రీరాములు కూతురు వివాహ వేడుకలను డోన్ పట్టణంలోని స్థానికంగా ఉన్న మధు ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్న సందర్భంగా వివాహ వేడుకలకు పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యి నూతన వధువు వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో రాష్ట్ర శాలివాహన మాజీ ప్రధాన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల మాడ సాంబ శివా రెడ్డి. తిమ్మయ్య చౌదరి. బొంది మడుగుల గ్రామ టీడీపీ నాయకులు సర్పంచ్ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# రాంపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు.. ఆకట్టుకున్న బాలికల కోలాటం..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలము పరిధిలోని రాంపల్లి లో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి జయంతి సందర్బంగా రాంపల్లిలో బాలికల కోలాటం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్బంగా టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చేసిన సేవలు ఎన్నటికీ మారవరానివన్నారు. అటువంటి మహానుభావులను ప్రతి ఒక్కరు జ్ఞాపకం చేసికోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రంగస్వామి, భాస్కర్ నాయుడు , హేమాద్రి,వాల్మీకి నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన తుగ్గలి తహసీల్దార్ కార్యాలయం లో గురువారం వాల్మీకి మహర్షి వేడుకలు ఘనంగా జరిగాయి. వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల సర్వేర్ సుధాకర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చేసిన సేవలు ఎన్నటికీ మారవరానివన్నారు. అటువంటి మహానుభావులను ప్రతి ఒక్కరు జ్ఞాపకం చేసికోవాలన్నారు. ఈ కార్యక్రమం లో విఆర్ఓ లు రంగన్న, స్వరూప్,సర్వేర్ రాజేంద్ర, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మారెళ్లలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం పరిధిలోని మారెళ్ల గ్రామంలో స్థానికంగా ఉన్నటువంటి గ్రామ దేవాలయంలో గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం యువకులు మహర్షి ఆది కవి వాల్మీకి జయంతి ఉత్సవం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లులర్పించారు. ఈ కార్యక్రమం లో మారెళ్ల గ్రామ వాల్మీకి సంఘ యువకులు బల్లె కిట్టయ్య. నక్క శివ శంకర్. తలారి వెంకటేష్. మొట్టి రంగస్వామి. పుండుకుర లింగమయ్య. సి. శ్రీనివాసులు. దేవరింటి గోవిందు. పుండుకుర నాయుడు. పులగం మధు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారి నిర్లక్ష్యంతో.... త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న నెల్లేపల్లి గ్రామస్తులు





నెల్లూరు, జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : నెల్లూరు జిల్లా రాపూరు మండల పరిధిలోని నెల్లెపల్లి గ్రామ పంచాయితీ లోని గ్రామస్తులు గత నాలుగేళు ్లగా సరైన త్రాగునీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామం లోని సచివాలయం అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ ప్రజల సమస్యను పట్టించుకోవడం లేదంటూ నెల్లేపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గ్రామస్తులు త్రాగునీటి విషయమై పిర్యాదు చేస్తే,సరే చేస్తామంటూ నిర్లక్ష్య సమాధానంతో కాలయాపన చేస్తూ,ప్రజల సమస్యను పెడ చెవిన పెడుతున్నాడంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వున్నా త్రాగు నీరు అత్యంత అవసరానికి వాడుకుంటూ త్రాగు నీటి పరస్థితి బాగేలేదని అవి తాగేందుకు నిల్వ ఉంచుకోవడానికి బిందె లో బాటిల్ లో చెంబులో మరియు నిల్వ ఉంచుకోవాలాన్న ప్రతి వస్తువులో తెల్ల గార పడడం,తాగిన దాహం తృప్తి తీరక పోవడం వంట కు ఉపయోగ కరంగా లేకుండా ఉండడం ఒక వేల తప్పని పరస్థితిలో తాగక తిన్నాక తరువాత దాని వల్ల వచ్చే సమస్యలు రక రక లు గా అనారోగ్యం కు ప్రజలు గురవుతున్నారు. పుట్టిన చిన్న పిల్లలకు గర్భవతి తల్లులుకు పెద్దలకు వృద్ధులకు స్థానిక గ్రామస్తులు లివర్ వాపులు వైరల్ ఫీవర్లు జలుబు లు దగ్గులు వాంతులు విరోచనాలు ఇలా రక రకాలు గా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. అంతా త్రాగు నీరు ద్వారానే ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధికారులు పటించుకోవలసింది గా ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికి గ్రామ ప్రజల సమస్యల పై,నిర్లక్ష్యం గా ఉన్న ఇటువంటి పంచాయతీ కార్యదర్శి పై మండల స్థాయి అధికారులు అదేవిదంగా జిల్లా ఉన్నతధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుని,గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# కదిరి పట్టణంలో నదులు తలపించేలా రోడ్లు



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర"(శుభోదయం న్యూస్): కదిరి పట్టణంలో వర్షపు నీరు మొత్తం దిగువ ప్రాంతం అనగా నల్లగుట్ట వీధి, కళ్ళంగడి వీధి, జోన్నా వీధి, వలీసాబ్ రోడ్డు,హిందూపురం క్రాస్, దేవళం బజార్ ఇలా ఆయా కాలనీల్లో నివసించే ప్రజల కష్టాలు మాటల్లో చెప్పలేం. వర్షపు నీరుకు తోడుగా కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం మొత్తం ఇండల్లోకి వచ్చి చాలా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఈ సమస్య రావడానికి ప్రధాన కారణం కాలువల్లో పేరుకుపోయిన పూడికను సకాలంలో తొలగించకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడుతోందని చాలా సార్లు కదిరి పట్టణ మునిసిపల్ కమిషనర్,అధికారులకు కదిరి జనసేన పార్టీ తరపున తెలుకుంటూనే వస్తున్నాం అధికారులు మారుతున్నారు తప్ప కదిరి పట్టణ ప్రజల తలరాతలు మారడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీరు ఇండ్లల్లోకి రాకుండా అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కదిరి పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు. రాజకీయాలు చెయ్యడానికి ఇప్పుడు ఎన్నికలు లేవు దయచేసి సమిష్టిగా ఈ సమస్యపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి కదిరి పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించండి. లక్ష్మణ కుటాల,జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు, సత్య సాయి జిల్లా జనసేన పార్టీ కదిరి పట్టణ ఉపాధ్యక్షులు..

# కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ని కలసిన.... 

## కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ ..



ఉమ్మడి అనంతపూర్ జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్ ): న్యూఢిల్లీ కేంద్ర మంత్రివర్గ కార్యాలయం నందు కేంద్ర సంస్కృతిక పర్యాటక మంత్రి గౌరవ శ్రీ గజేంద్ర సింగ్ షేకావత్ ని కలిసి కదిరి పుణ్యక్షేత్రం అయిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా పవిత్ర పుణ్యక్షేత్రాన్ని పర్యాట కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కోరిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దానికి మంత్రి సానుకూలంగా స్పందించి కదిరి పుణ్యక్షేత్రమైన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ..

# నిరుద్యోగ యువత కోసం 19న మెగా జాబ్ మేళా: ప్రత్తిపాటి..



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 17: చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగులు, యువత కోసం ఈ నెల 19వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించారు ప్రత్తిపాటి పుల్లారావు. చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో అక్టోబరు 19న ఉదయం 9 గంటలకు మెగా ఉద్యోగ మేళాను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి నిరుద్యోగ యువతీయువకులు, 2016-2024 మధ్య ఉత్తీర్ణులైన వారందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగం కావాలని అడుగుతున్న యువకుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, అందుకనే వారికోసం ఈ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పదో తరగతి ఉత్తీర్ణులైనా, ఫెయిలైనా, ఐటీఐ డిప్లొమా గానీ ఇంటర్ పూర్తయిన వారితో పాటు డిగ్రీ బీటెక్, ఎంటెక్, పీజీలు, ఫార్మా చదివిన వారంతా ఈ ఉద్యోగ మేళాకు హాజరుకావచ్చని తెలిపారు. ఈ ఉద్యోగ మేళాను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 30కి పైగా కంపెనీలు 1000కి ఆఫర్లతో ఈ జాబ్‌మేళాకు హాజరవుతున్నాయని తెలిపారు.

# అధికారులపై జగన్, వైకాపా బ్లాక్‌మెయిల్ రాజకీయాలు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి)అక్టోబర్ 17: ఎన్నికల్లో 151 నుంచి 11సీట్లకు పడేసిన చేసిన తప్పులు తెలుసుకోని జగన్, వైకాపా నాయకులు అధికారులపై బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు ప్రత్తిపాటి పుల్లారావు. త్వరలో ఎన్నికలంటూ కలలో విహరిస్తూ అదే బూచీతో దొంగదారుల్లో అధికారులను లొంగదీసుకోవాలని చూస్తున్నారని మండి పడ్డారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెం, నాదెండ్ల మండలం ఎండుగుంపాలెంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు భూమి పూజ చేశారు. గోపాళంవారిపాలెంలో కోటి రూపాయలతో 4 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రహదారి, రూ.15 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఎండుగుంపాలెంలో రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. రూ.55 లక్షల వ్యయంతో ఎండుగుంపాలెం నుంచి అప్పాపురం వరకు డొంకరోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడిన ఆయన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రహదారుల నిర్మాణాలకు నిధులు విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులన్నీ సత్వరమే పూర్తిచేస్తామని చెప్పారు. ఇదేసమయంలో విపక్ష నాయకుడు జగన్ రెడ్డి కొద్దిరోజులుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న విమర్శలు, త్వరలో ఎన్నికలు, మళ్లీ గెలుస్తామంటూ చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ గెలిచేది కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. ముఖ్యమంత్రిగా అయిదేళ్లలో జగన్ రాష్ట్రానికి చేసిన నష్టం, గాయాలు, వాటిని సరిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు.

# చరిత్ర ఉన్నంత కాలం నిత్యస్మరణీయులు వాల్మీకి మహర్షి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 17: మానవ చరిత్ర ఉన్నంతకాలం మరిచిపోలేని నిత్య స్మరణీయులు వాల్మీకి మహర్షి అని కొనియాడారు ప్రత్తిపాటి పుల్లారావు. శ్రీమద్ వాల్మీకి రామాయణ మహాకావ్యం రూపంలో ఇంటింటా ఆయనను స్మరించుకుంటునే ఉంటారని తెలిపారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాళు లర్పించారు. చిలకలూరిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పెరిగాం అన్నదానికంటే, ఎలా ఉండాలని, ఎలా జీవి తాన్ని సాగించాలని అనుకుంటామో, అది సాధిస్తే ఎలా చిరస్థాయిగ నిలిచిపోతామో వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరు జీవితలక్ష్యాలు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్వగుణ ధర్మంతో బోయవాడిగా పుట్టి మహర్షిగా రూపాంతరం చెందడమే కాకుండా ఆదికవిగా గౌరవించబడ్డారని వివరించారు. రామాయణాన్ని మహాకావ్యంగా మలిచి భారతదేశ కుటుంబ వ్యవస్థ విధానాన్ని మహాగ్రంథంగా ఆవిష్కరించిన మహెూన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. అన్నదమ్ముల వాత్సల్యం, ప్రేమ, పితృవాక్కు పరిపాలకునిగా శ్రీరాముని చరిత్ర భారతదేశానికే కాక ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. దీనిని భావితరాలకు తెలియజేసే ఉద్దేశంతో వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతుందన్నారు.

# ఘనంగా మహర్షి 'వాల్మీకి' జయంతి వేడుకలు




చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం మహర్షి "వాల్మీకి" జయంతి వేడుకలను అధికారికంగా ప్రకటించడమే కాకుండా ఆయా జిల్లాల్లో ఘనంగా నిర్వహించడం పట్ల ఏఐవైఫ్ ,ఎస్సి,ఎస్టీ బి.సి సంఘాల నాయకులు హర్ష వ్యక్తం తెలిపారు. గురువారం పట్టణములో గిరిజన సంఘం కార్యాలయలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్ర పటానికి పూలమాలను వేసినివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ బి.సి సామాజిక వర్గీయుల చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు. వాల్మీకి ఆశయాల నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీను నాయక్, కొంద్రముట్ల నాగేశ్వరరావు,భూపని వెంకట్, సలికినీడి నాగరాజు, బి.చిన్న నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, బి.రాంబాబు నాయక్, మొగిలి సాంబయ్య, యం. వెంకటేష్ నాయక్, పుట్టా వెంకట బుల్లోడు, ఆర్ శ్రావణ్ నాయక్,భూపని శ్రీనివాసరావు, రాజేంద్రవర్మ, దాసుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు 70 గొర్రెలు మృతి



సారంగాపూర్మండలంలోని రాంసింగ్ తండాలో పిడుగు పాటుకు 70 గొర్రెలు మృతి చెందాయి. చౌహాన్ వినేష్ అనే వ్యక్తి గొర్రెలు మెపడానికి అడవిలోకి వెళ్లగా..ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. అదే సమయంలో పిడుగు పడటంతో 70 గొర్రెలు మృతి చెందాయని బాధితుడు తెలిపాడు. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు రూ.10 లక్షలు ఉంటుందని తెలిపారు. బాధితునికి ప్రభుత్వం ఆర్థికసాయం అధించి, ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## ఏపీలో మద్యం షాపుల టైమింగ్స్ ఇవే..
# మందుబాబులు ఫుల్ ఖుషీ



ఏపీలో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వచ్చింది. ప్రైవేట్ మద్యం షాపుల్లో విక్రయాలు మొదలయ్యాయి. లాటరీలో షాపులు దక్కించుకున్న వాళ్లు కొత్త షాపులు తెరిచారు.దీంతో మందుబాబులు క్యూకట్టారు. 2019కి ముందున్న మద్యం బ్రాండ్లు తిరిగి అందుబాటులోకి వచ్చాయి. దీంతో మందుబాబులు ఫుల్ హ్యాపీగా ఉన్నారు. కింగ్ ఫిషర్, రాయల్ స్టాగ్, మాన్షన్ హౌస్, ఇంపీరియల్ బ్లూ వంటి బ్రాండ్లను చూసి మందుబాబులు ఆనందంలో తేలియాడుతున్నారు. అయితే 99 రూపాయల క్వార్టర్ ఆశించిన వారికి భంగపాటు తప్పలేదు. ఆ స్టాక్ ఇంకా రాలేదని%జొ% రెండు, మూడు రోజుల్లో వస్తుందని షాపు యజమానులు చెప్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు నోటిఫై చేసి లాటరీ తీసి లైసెన్స్ కేటాయించారు. అయితే ప్రస్తుతం తక్కువ ధర మద్యం అందుబాటులో లేకపోవడంపై మందుబాబులు పెదవి విరుస్తున్నారు. పాత ధరలకే బాటిల్స్ విక్రయిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. మద్యం ధరల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతో పలు చోట్ల విక్రేతలతో వాగ్వాదానికి దిగారు లిక్కర్ లవర్స్.మరోవైపు లిక్కర్ పాలసీపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం పాలసీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఎవరూ కూడా జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. లిక్కర్ పాలసీల్లో ఎవరు వేలు పెట్టిన ఊరుకోమని హెచ్చరించారు.ఇక ఏపీ వ్యాప్తంగా 3,396 కొత్తం మద్యం షాపులు తెరుచుకున్నాయి. కొన్ని చోట్ల ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వ మద్యం షాపుల్లోనే కొత్త షాపులు నిర్వహిస్తున్నారు. ఈ మద్యం షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటాయి. అయితే మందుబాబులు తక్కువ ధర అమలు కోసం వెయిట్ చేస్తున్నారు.

## చంద్రబాబు మార్క్ నిర్ణయం..
# అభివృద్ధిలో గేమ్ ఛేంజర్‌గా ఆరు పాలసీలు



వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా.. ఆరు పాలసీలు తీసుకురావాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు సీఎం చంద్రబాబు. సరికొత్త విధానాలు రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ ఛేంజర్‌గా మారుతాయన్నారు. ఏపీ ఎంఎస్ఎమ్ఈ ఎంటర్‌ప్యూనర్ డెవలప్‌మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇండస్ట్రియల్ పార్క్, ఇంటిగ్రేటెడ్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలకు సంబంధించిన పూర్తి వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కొత్త పాలసీలపై చాలా కసరత్తు జరిగిందని..వన్ ఫ్యామిలీ %-% వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదంతో ముందుకెళ్తామన్నారు. త్వరలో ఐటీ, టూరిజం పాలసీలను కూడా తీసుకొస్తామన్నారు చంద్రబాబు

జాబ్ ఫస్ట్ పేరుతో పాలసీల రూపకల్పన :

– జాబ్ ఫస్ట్ పేరుతో అన్ని పాలసీలను రూపొందించామన్నారు సీఎం చంద్రబాబు. ప్రతీ పాలసీలో ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. జీరో బడ్జెట్, నేచురల్ ఫార్మింగ్‌కు ఏపీ చిరునామా అన్నారు. నవంబర్ ఫస్ట్ వీక్‌లో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రిలీజ్ చేస్తామన్నారు చంద్రబాబు. స్వర్ణాంధ్ర 2017లో భాగంగా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీని మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ :

నీతిగా నిజాయితీగా వ్యాపారం ఎలా చేయాలనే దానికి రతన్ టాటా నిదర్శనమన్నారు సీఎం చంద్రబాబు. అందుకే అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు వరం, చేయబోతున్నామన్నావతిరు. విశాఖ, రాజమహేంద్రతిరుపతి, విజయవాడ, అనంతపురం జోన్లలో ఐదు ఇన్నోవేషన్ రతన్ టాటా హబ్‌లు వస్తాయన్నారు. ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ వచ్చేలా మన ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ, నదుల అనుసంధానం, పోర్టులను కూడా అనుసంధానం చేస్తామన్నారు చంద్రబాబు. 40 బిలియన్ డాలర్ల ఎగుమతులు.. 30లక్షల కోట్ల పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అదే సమయంలో ఉత్పత్తి వ్యయం తగ్గేలా చర్యలుంటాయన్నారు.

## నిరుద్యోగులకు భలేఛాన్స్.. ఈ నెలలోనే 3,500
# జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్




హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు మరో గుడ్యన్యూస్.. త్వరలోనే రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్ (జేఎల్‌ఎం) పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ఈ మేరకు డిస్కంలు రంగం సిద్ధం చేస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్), వరంగల్ కేంద్రంగా ఉన్న ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్ఎస్పీడీసీఎల్)ల్లో ఇప్పటికే 3,500 వరకు జేఎల్‌ఎం, ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తేలింది. ఈ పోస్టుల భర్తీకి అక్టోబర్ నెలలోనే ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. టీఎన్ఎస్పీడీసీఎల్‌లో 1,550 వరకు జేఎల్‌ఎం పోస్టులు ఉన్నాయి. ఇక హైదరాబాద్ పరిధిలోనే 550 ఖాళీలున్నాయి. గతంలో ఇచ్చిన నియామక నోటిఫికేషన్‌లో అర్హులైన అభ్యర్థులు లేకపోవడంతో హైదరాబాద్ నగర పరిధిలో ఏకంగా 200 వరకు పోస్టులు మిగిలిపోయాయి. వీటన్నిటినీ కలిపి మరో కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులు యోచిస్తున్నారు. మహిళలు కూడా ఈ పోస్టులకు అర్హులు కావడంతో త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు 50 వరకు అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పోస్టులు ఉండటంతో వీటి భర్తీకి కూడా టీజీఎస్పీడీసీఎల్ నియామక ప్రకటన జారీ చేయనుంది. జేఎల్‌ఎం, అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పోస్టుల భర్తీకి అక్టోబరులోనే నోటిఫికేషన్ ఇచ్చేందుకు డిస్కంలు ప్రయత్నిస్తున్న ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రభుత్వ అనుమతి మేరకే ముందుకు వెళ్లనున్నట్లు తెలుస్తుంది. ఎస్సీ వర్గీకరణ అంశం తేలిన తర్వాతే తదుపరి ఉద్యోగ నోటిఫికేషన్లు అని ఇటీవల ఉపసంఘం ప్రకటించింది కూడా. ఈ నేపథ్యంలో ముందుగానే ఉద్యోగ ప్రకటన ఇచ్చిరా పోస్టుల భర్తీ నాటికి వర్గీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి వ్యవహరించాలని డిస్కంలు భావిస్తున్నాయి. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అనుమతిస్తే.. ఈ నెలలోనే ప్రకటన వెలువడనుంది.

## భారత్‌లో తలదాచుకుంటున్న
# మాజీ ప్రధానిపై అరెస్టు వారెంట్ జారీ...

బంగ్లాదేశ్‌లో దేశవ్యాప్త విద్యార్థుల నిరసన తర్వాత ఆగస్టులో అధికారం నుండి తొలగించబడిన మాజీ ప్రధాని షేక్ హసీనాపై బంగ్లాదేశ్ కోర్టు గురువారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ చీఫ్ ప్రాసిక్యూటర్ మహ్మద్ తాజుల్ ఇస్లాం మాట్లాడుతూ.. మాజీ ప్రధాని షేక్ హసీనాను అరెస్టు చేసి నవంబర్ 18లోగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. మాజీ ప్రధాని భారతదేశానికి పారిపోయారని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ నుండి పారిపోయినప్పటి నుండి బహిరంగంగా కనిపించలేదన్నారు. ఆమె ప్రస్తుతం భారత రాజధాని న్యూఢిల్లీకి సమీపంలోని సైనిక వైమానిక స్థావరంలో ఉందని వినిపిస్తున్నాయి. కానీ వార్తలో ఎంత నిజం ఉందో తెలియాల్సి ఉంది. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాపై అరెస్ట్ వారెంట్‌ను కోర్టు జారీ చేసింది. హసీనా 15 ఏళ్ల పాలనలో, ఆమె రాజకీయ ప్రత్యర్థులపై సామూహిక నిర్బంధం, చట్టవిరుద్ధమైన హత్యలతో సహా మానవ హక్కుల ఉల్లంఘనలు విస్తృతంగా చేసినట్లు పలువురు ఫిర్యాదు చేశారు. హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఒబైదుల్ క్వాదర్‌తో పాటు పేర్లు వెల్లడించని మరో 44 మందిపై కూడా కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. హసీనా పదవి నుంచి వైదొలిగిన న తర్వాత డజన్ల కొద్దీ హసీనా మిత్రులను అదుపులోకి తీసుకున్నారు. మాజీ క్యాబినెట్ మంత్రులు, ఆమె అవామీ లీగ్ పార్టీకి చెందిన ఇతర సీనియర్ సభ్యులను కూడా అరెస్టు చేశారు. ఆమె పాలనలో నియమించిన అధికారులను కూడా తొలగించారు.

# పాకిస్థాన్ లో లాక్ డౌన్ : హోటళ్లు బంద్, పెళ్ళిళ్లపై ఆంక్షలు... ఎందుకో తెలుసా?



పాకిస్థాన్ ఇటీవలే అంతర్జాతీయ స్థాయి సదస్సు ఒకటి జరిగింది. విదేశీ దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సు కోసం పాక్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంది.

ఈ చర్యలు లాక్ డౌన్ ను తలపించాయి.

: లాక్ డౌన్ ... ఈ పదం వింటేనే మనకు వణుకు పుడుతుంటుంది. కరోనా మహమ్మారి కోరలు చాస్తున్నవేళ... ప్రజలు పిట్టల్లా రాలిపోయే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టిన భారత ప్రభుత్వం యావత్ దేశాన్ని స్తంభింపజేసింది. ఈ లాక్ డౌన్ ఎందరో జీవితాలను తలకిందులు చేసింది. కాబట్టి ఈ లాక్ డౌన్ అనే పదం ప్రమాదానికి సంకేతంగా మారింది. కానీ మన దాయాది దేశం పాకిస్తాన్ లో భద్రతా కారణాలు రిత్యా లాక్ డౌన్ విధించారు. విచిత్రమైన ఈ లాక్ డౌన్ సంగతేంటో తెలుసుకుందాం.

పాకిస్థాన్ లో లాక్ డౌన్ కు కారణమిదే :

దేశీయంగా, అంతర్జాతీయంగా ముఖ్యమైన కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు ఆయా దేశాలు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయడం సర్వసాధారణం. ఈ సందర్భాల్లో దేశంలో పలు ఆంక్షలు, కొన్ని మార్పులు ఉంటాయి. ఇది భారత్ వంటి శాంతిభద్రతలు అదుపులో వుండే సాధారణ దేశాల్లో పరిస్థితి. కానీ ఉగ్రవాద కార్యకలాపాలు ఎక్కువగా వుండే దేశాల్లో అంతర్జాతీయ కార్యక్రమాల నిర్వహనే గగనం... ఒకవేళ అలాంటి దేశాలకు ఆతిథ్య అవకాశం లభిస్తే పరిస్థితి ఎలా వుంటుందో ప్రస్తుతం పాకిస్థాన్ ను చూస్తే అర్థమవుతుంది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (%ూజూ%) 23వ సదస్సు అక్టోబర్ 15, 16 తేదీల్లో (మంగళ, బుధవారం) జరిగింది. ఈ సదస్సు కోసం విదేశీ ప్రతినిధులు భారీగా పాకిస్థాన్ లో పర్యటించారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, విదేశీ ప్రతినిధుల భద్రత కోసం పాక్ సైన్యం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ రెండ్రోజులు ఇస్లామాబాద్, రావల్పిండి నగరాల్లో చాలా కఠిన నిబంధనలు అమలు చేసినట్లు తెలుస్తోంది. విదేశీ ప్రతినిధుల పర్యటన నేపథ్యంలో పాక్ ప్రభుత్వం రాజధాని నగరంలో పూర్తి లాక్‌డౌన్ విధించింది. ముందు జాగ్రత్తగా స్కూళ్లు, కాలేజీలను మూసివేశారు. పెళ్లిళ్లు వంటి వేడుకలపై ఆంక్షలు విధించారు. భద్రత కోసం రాజధానిలో సైన్యాన్ని మోహరించారు. నగరంలో అత్యంత హై అలర్ట్ ప్రకటించారు. ఇస్లామాబాద్, రావల్పిండిలో పదివేల మంది సైనికులను, కమాండోలను మోహరించారని వార్తలు వెలువడ్డాయి. స్థానిక పోలీసులు, ఇతర భద్రతా దళాలు సైన్యం నుంచి కీలక ఆదేశాలు అందుకున్నాయి. అక్టోబర్ 12 నుంచి 16 వరకు రెండు నగరాల్లోనూ పెళ్లి మండపాలు, కేఫ్‌లు, రెస్టారెంట్లు, స్నూకర్ క్లబ్‌లను మూసివేశారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించని వ్యాపారులు, హోటల్ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బయటి వ్యక్తులు తమ భవనాల్లో లేరని భవన యజమానుల నుండి ప్రభుత్వం హామీ తీసుకుంది. ఇస్లామాబాద్, రావల్పిండిలో మూడు రోజుల పాటు ప్రభుత్వ సెలవు ప్రకటించారు. ఇమ్రాన్ ఖాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ రెండు నగరాల్లో నిరసనలు చేపట్టే అవకాశం ఉందన్న వార్తలు, ఉగ్ర కార్యకలాపాల నేపథ్యంలో ఇలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంది ప్రభుత్వం.


ఏమిటీ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ :

2001 లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిస్తాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్తాన్ దేశాలు పరస్పర స్నేహపూర్వక, ఆర్థిక, భద్రతా సంబంధాలు, సహాయసహకారాలు, శాంతి కోసం షాంఘై కోఆపరేటివ్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటుచేసాయి. అయితే కాలక్రమేనా ఈ ఆర్గనైజేషన్ లో భారత్, పాకిస్థాన్, ఇరాన్ లు కూడా చేరాయి. దీంతో తొమ్మిది సభ్యదేశాలతో ఈ ఆర్గనైజేషన్ కొనసాగుతోంది. వాణిజ్యం, విద్య, ఇంధనం, రవాణా, పర్యాటకం, పర్యావరణం వంటి అంశాల్లో సభ్యదేశాల మధ్య సుస్థిర అభివృద్ధి ఈ సంస్థ లక్ష్యం. ప్రతి సంవత్సరం ఈ షాంఘై కోఆపరేటివ్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశంలో సభ్యత్వ దేశాదినేతలు లేదంటే విదేశాంగమంత్రులు పాల్గొంటారు. మొదటిసారి 2001 జూన్ 14,15 తేదీల్లో చైనాలోని షాంఘైలో ఈ శిఖరాగ్ర సమావేశం జరిగింది. 2020లో ప్రభుత్వాధినేతల శిఖరాగ్ర సమావేశానికి భారత్ వేదికయ్యింది... కానీ కరోనా కారణంగా కేవలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. తాజాగా 2024 అక్టోబర్ 15,16 తేదీల్లో పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఈ సదస్సు జరిగంది. వచ్చేఏడాది అక్టోబర్ లో రష్యా వేదికగా ఈ సదస్సు జరగనుంది.

పాకిస్థాన్ గడ్డపై భారత్ గర్జన :

దాదాపు దశాబ్దం తర్వాత పాకిస్థాన్ లో భారత విదేశాంగమంత్రి పర్యటించారు. షాంఘై కోఆపరేటివ్ ఆర్గనైజేషన్ సమావేశంలో భారత్ తరపున మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్ గడ్డనుండి, ఈ ఆర్గనైజేషన్ లో కీలకంగా వున్న చైనా ఎదుటే ఆసక్తికర కామెంట్స్ చేసారు. అభివృద్ధి, శాంతి, స్థిరత్వం అవసరమని జైశంకర్ పేర్కొన్నారు. అయితే సరిహద్దుల వెంట ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం వంటి మూడు చెడు విషయాలను ఎదుర్కోవాల్సిన అవసరం వుందన్నారు. నిజాయితీ,విశ్వాసంతో కూడిన సహకారం, %ూజూ% మార్గదర్శకాలకు కట్టుబడి వుండాలంటూ పాక్, చైనాల పేరును ప్రస్తావించకుండానే కౌంటర్ ఇచ్చారు జైశంకర్.

# ఉచిత గ్యాస్ పథకానికి అది తప్పనిసరి.. దీపావళికి సిలిండర్లు!



: చంద్రబాబు దూకుడు మీద ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టారు.ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా మహిళలను టార్గెట్ చేసుకుని హామీలు ఇచ్చారు చంద్రబాబు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రకటించిన వాటిలో మహిళలకే అధికం. అందులో కీలకమైన పథకాలు పట్టాలెక్కించాలని భావిస్తున్నారు. ముఖ్యంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి కసరత్తు చేస్తున్నారు. దీపావళి నుంచి అమలు చేసేందుకు నిర్ణయించారు. మరో 15 రోజుల వ్యవధి ఉండడంతో దానిపై ఫోకస్ పెట్టారు. అమరావతి లోనే ఈ పథకం ప్రారంభిస్తారని తెలుస్తోంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను సైతం త్వరలో విడుదల చేయమన్నారు. తాను అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని తన ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం చేర్చారు. సూపర్ సిక్స్ పథకాలలో సైతం ప్రకటించారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటుతున్న క్రమంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. మార్గదర్శకాలను రూపొందించే పనిలో యంత్రాంగం బిజీగా ఉంది.

ఒక్కో కుటుంబానికి రూ.2500 ఆదా

సాధారణంగా నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఓ కుటుంబానికి నెలకు సగటున ఒక గ్యాస్ సిలిండర్ ఖర్చు అవుతుంది. అంటే ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్లు వినియోగం ఉంటుంది. ప్రభుత్వం ఏడాదికి మూడు ఉచితంగా సిలిండర్లు అందించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర ఎనిమిది వందల యాభై రూపాయలు గా ఉంది. మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం వల్ల ఒక కుటుంబానికి ఏడాదికి 2500 రూపాయలు లబ్ధి చేకూరుతుంది.అయితే ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డు ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు సమాచారం. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీనిపైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

త్వరలో మార్గదర్శకాలు

రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుల ప్రాతిపదికన తీసుకుంటే.. 1.47 కోట్ల మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం అమలు అవుతోంది.అక్కడ పరిస్థితులను అధ్యయనం చేశారు అధికారులు. ఒక నివేదికను సైతం తయారు చేశారు. మంత్రుల కమిటీ కూడా దీనిపై కొన్ని సిఫారసులు చేసింది. ఇంకా సీఎం చంద్రబాబు ఆమోదించాల్సి ఉంది.సీఎం ఆమోదం పొందిన వెంటనే ఈ పథకం మార్గదర్శకాలు వెల్లడయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం వర్తించాలంటే ఈ కేవైసీ తప్పనిసరి. లబ్ధిదారులు విధిగా డీలర్ వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉంది. ఆధార్ కార్డు నెంబర్ ఇచ్చి వేలిముద్రలు వేస్తే రెండు నిమిషాల్లో ఈ కేవైసీ పూర్తవుతుంది.

# హర్యానా గెలుపుతో ఫుల్ జోష్‌లో బీజేపీ..
# పొలిటికల్ బజ్ క్రియేట్ చేస్తున్న కమలం స్ట్రాటజీ



హర్యానాలో అదరగొట్టాం.. జరగబోయే మహారాష్ట్ర మల్లయుద్ధంలో గెలిచితీరాలి.. జార?ండ్‌లోనూ దుమ్మురేపాలంటూ కమలం పార్టీ ఫుల్ జోష్‌లో ఉంది. హర్యానా విక్టరీని రెండు రాష్ట్రాల్లోనూ రిపీట్ చేయాలంటూ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ఇవాళ హర్యానా ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణస్వీకారం అయిపోగానే.. అక్కడే ఎన్డీయే మీటింగ్‌కు ప్లాన్ చేశారు బీజేపీ పెద్దలు. ఇంతకీ ఈ ఎన్డీయే మీటింగ్ దేనికి సంకేతం%జొ%? మహారాష్ట్ర, జార?ండ్ జనాలకు ఏం చెప్పాలనుకుంటున్నారు..? అన్నదీ హాట్‌టాపిక్‌గా మారింది. మొన్నటి హర్యానా ఎన్నికల్లో కమలం జెండా రెపరెపలాడింది. ఎగ్జిట్‌పోల్స్‌ను బోల్తా కొట్టించి%జొ% బిగ్ విక్టరీ కొట్టింది. అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ%జొ% హ్యాట్రిక్ విజయం సాధించింది. ఇప్పుడిదే ఊపును రానున్న మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లోనూ కంటిన్యూ చేయాలని చూస్తోంది కాషాయం పార్టీ. అందుకు కమలం పెద్దలు ఓ పక్కా ప్లానింగ్‌తో ముందుకెళ్తున్నారు. ప్రతిష్టాత్మక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా స్ట్రాటజీ ప్లే చేస్తున్నారు. గురువారం(అక్టోబర్ 17) హర్యానా సీఎంగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణం చేస్తారు. బీజేపీ శాసనసభా పక్ష నేతగా నయాబ్ సింగ్ సైనీ ఎన్నికవ్వడంతో.. రెండోసారి హర్యానా ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టనున్నారు. మరికొన్ని గంటల్లో జరిగే ప్రమాణస్వీకారానికి బీజేపీ పెద్దలతో పాటు ఎన్డీఏ కూటమి నేతలు హాజరవుతారు. ఇక ముఖ్యమంత్రి ప్రమాణం అలా పూర్తవ్వగానే.. ఇలా ఎన్డీయే మీటింగ్ జరగనుంది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగే మీటింగ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహా ఎన్డీయే పాలిత ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు హాజరవుతారు. రాబోవు మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇక మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా, గత ఎన్నికల్లో అధికారానికి చేరువగా వచ్చి శివసేనతో విభేదాల కారణంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది బీజేపీ. ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. మరోవైపు గతంలో సుదీర్ఘ కాలం మహారాష్ట్రలో అధికారం చెలాయించిన కాంగ్రెస్‌కూ ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకమనే చెప్పాలి. ఇటు జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య ద్విముఖ పోరు జరగనుంది. 2019లో పోగొట్టుకున్న అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రయత్నిస్తుంటే.. మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవాలని జేఎంఎం-కాంగ్రెస్ కూటమి హోరాహోరీగా పోరాడేందుకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇవాల్టి ఎన్డీయే మీటింగ్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా... హర్యానాలో ఎన్డీయే మీటింగ్ పెట్టడం..! అదీ ముఖ్యమంత్రి ప్రమాణం అయిపోయిన వెంటనే జరగనుండటంపై పొలిటికల్ సర్కిల్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయి. హర్యానా వేదికగా ఏం చెప్పాలనుకుంటున్నారు..? ఎలాంటి సంకేతాలివ్వాలనుకుంటున్నారు..? అన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. మరి చూడాలి మోదీ స్కెచ్ ఏంటో..!